పుట్‌వేర్ మాన్యుఫాక్చరర్లు డీలర్లకు
నోటీసు

మీరు సరిగా పుట్‌వేర్ కంట్రోలును అర్థమును వెనేసుకొన్నారా? మా అసోసియేషనులో చేరినదా, పొరపాటు చేయకుండుటే గాక, సహకారముయొక్క ఉపయోగములను పొందెదరు. కాన్వర్షను అన్నియు అర్థమైనవి చేయుచున్నవి. ఆలస్యమైతే పెరగకపోగా గూడ నిర్మాణము కాలపడుచున్నది.
అత్రెయ:—ను ద్రాస్ పుట్ వేర్ ట్రేడర్సు అసోసియేషన్,
1 గూన్సు వీధి, మదరాసు.



Reg. No. 1118. విడిపత్రిక ఒకఅణా.

# ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW

Vol. 31. THE ANDHRA PATRIKA MADRAS, FRIDAY, 1-12-1944 No 118



పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)
పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును.
డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడు & బ్రదర్,
11, దక్షిణ మాడవీధి, మైలాపూరు, మదరాసు.
కుంభకోణము బ్రాంచి: 7 సారంగపాణి కోవిల్, తూర్పువీధి.
తిరువిన్నాపల్లి బ్రాంచి: 15 పురాయియప్పిళ్లైవీధి, తెప్పకుళం. P. O.


# 'శత్రువుమీదనే మన దృష్టిని కేంద్రీకరించాలి'

## లెటిలో శత్రువుకు అపారనష్టం

### మోరోటై దీవిపై తిరిగి జపాను దండయాత్ర

న్యూయార్కు, నవంబరు 29: నవంబరు 26 వ తేదీని వేకువజామున బలమైన జపానుదళము పోరాటం లేకయే మోరోటై దీవిలో అమెరికనులు వెనకభాగంలో దిగెందనియు ఆ తరువాత వెంటనే జపానుబలాలు ముట్టడులు ప్రారంభించిన ఫలింగా యిపు డక్కడ తీవ్రపోరాటం సాగుతూ ఉందనియు జపానువార్తా సంఘపు రేడియో వార్త యిక్కడ అందింది.

జనరలు మెకార్థరు కార్యాలయ ప్రకటన యిలా తెలుపుచున్నది:

లెటీ దీవికి వెళ్లుచుండిన ఒకజపానుకాన్వాయికి చెందిన 8 డిస్ట్రాయర్లు, 10 ఇతర నావలు ఫిలిప్పీను దీవి పశ్చిమతీరాన ఆవల నవంబరు 26 తేదీని జరిగిన నౌకావైమానిక యుద్ధంలో మునిగిపోయాయి. 4000 శత్రుసైనికులు నష్టపడ్డారు. లెటీకి వెళ్ళుతూ మార్గం మధ్యలో యీరీతిగా మునిగిపోయిన జపాన నావల ముఠాయిది ఆరవది. లెటీదీవికి అదనపు సైనికసహాయం చేరవేసేయత్నంలో జపానువారు యీరీతిగా యిప్పటికి 21 వేల సైనికులను నష్టపడ్డారు దానితోపాటు 26 రవాణానావలు 17 తైలనౌకలు నష్టమైనవి.

## టోకియోపై తిరిగి విమానదాడులు

### సైపాన్‌నుండి వెళ్లిన అమెరికన్ విమానాల చర్య

వాషింగ్టన్, నవంబరు 29: టోకియో యీదినం తిరిగి బాంబు చేయబడిందని అధికార ప్రకటన తెలుపుతోంది. సైపాన్ దీనిమంచి వెళ్లిన అమెరికా గాలికోట విమానాలు యీ కార్యం సాధించాయి.

బుధవారం రాత్రి అమెరికా విమానాలు రెండుమార్లు టోకియోమీద దాడి జరిపాయని టోకియో రేడియోలో ప్రకటించిన వార్త యిక్కడ అందింది. మొదటి దాడి నడిచేయునుండి 2 గంటల వరకు రెండోదాడి రాత్రి 4 నుండి 5 గంటల వరకు జరిగినయి. రేడియో దాడిలో కొద్ది విమానాలు మాత్రమే జపాను ముఖ్యపట్టణం మీదికి వచ్చాయి

### హోనాయిమీద దాడి

పైనాయు దలి అమెరికా లిబరేటరు బాంబర్లు మంగళవారంనాడు రెండు రోజులలో రెండు పర్యాయాలు ఇండోచైనా ముఖ్యపట్టణమగు హోనాయిపై దాడి జరిపాయని జపాను వార్తాసంఘం వెల్లడించింది. 18 బాంబర్లు 7 పోరాట విమానాల సహాయంతో వెళ్లి హోనాయి తూర్పు ప్రదేశాలమీద దెబ్బ తీశాయనిన్నీ రైలుమార్గం సౌకర్యాలకు కొంత నష్టం కలిగించనిన్నీ ఆ వార్త చెబుతోంది.

### జపాను నౌకా విమానబలం చాలావరకు తగ్గింది

వాషింగ్టను, నవంబరు 29: జపాను నౌకా విమాన బలం చాలావరకు తీసివేయబడిపోయిందని పెసిఫిక్ నౌకాదళాధిపతి విమాన దళాధిపతి వైస్ అడ్మిరల్ మార్కమిట్చరుగారు యీవారం అభిప్రాయం తెలిపారు. వనం నమ్మలని జపానువారు అనుకొనేంతి ఎక్కువగా జపాను విమానాల ఉత్పత్తి సాగడం లేదనియు, గత 18 నెలలలో 4 వేల జపాను నౌకావైమానికులను అమెరికా నౌకాశాఖవారు పనగొట్టారనియూ వారు తెలియజేశారు. రాయిటరు.

## బెల్జియం స్థితి

### మంత్రివర్గ విస్తరణ

బ్రస్సెల్సు, నవంబరు 30: గడచిన 36 గంటల్లోనూ బెల్జియమును వేధించిన పెద్ద సమస్యలోంచి దేశం నిశ్చలంగా బైటపడుతూంది. ఇక స్వదేశ రంగంలో సుస్థిర - రణాళికలు సంభవించనున్నవి. ప్రధాన మంత్రి కాపనశళలో చాలబలగం ఆరుగురున్నది నిరోధకోద్యమవారినుండి, ఇవ్వడ కమ్యూనిస్టులనుండి ఎక్కువతోడ్పాటు పొందాలని మంత్రివర్గం విస్తరింప జూస్తున్నాడు ఇప్పటి ప్రధానియే ప్రధాన మంత్రిగా ఉంటాడు ప్రభుత్వ ప్రాతిపదికలు పూర్తిగా ఖరారు కాలేదు. మళ్ళీ పెద్ద సమ్మెటైయిన్నీ జరుగవచ్చని రాత్రి ప్రొద్దుపోయినాక తెలిసింది కాని ఈ వార్తలు గ్రుడపడలేదు.

## శాంతి సమస్యల చర్చకు ఇది అదనుగాదని చర్చిల్

### 'జర్మనీయుద్ధం ఎన్నడు ముగుస్తుందో తెలీదు'

లండన్, నవంబరు 28: ఇవ్వాళ పార్లమెంటు నూతనసమావేశం ప్రారంభమైంది.

యుద్ధం త్వరలోనే ముగిస్తుం దనుకోవాదనీ, జర్మనీలో యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో, జర్మనీ ఓటమికీ, జపాన్ ఓటమికీ లేదా ఎంతకాలం పట్టుందో ఎవరికీ ఏమీతెలియదనీ, రాజుగారి ఉపన్యాసంపై కామన్సులో జరిగిన చర్చ సందర్భంలో చర్చిల్ హెచ్చరించాడు.

జపాన్‌మీద సంపూర్ణవిజయం సాధించేవరకూ సమరం సాగించడానికి బ్రిటిష్‌ప్రజలు దృఢంగా నిశ్చయించుకున్నారని పార్లమెంటులో కార్మికపక్షనాయకుడైన ఆర్థర్ గ్రీన్‌వుడ్ అన్నాడు.

### జయప్రకాశ నారాయణగారి అర్జీ

#### భూలాభాయిగారి వకాలత్

లాహోరు, నవంబరు 29: శ్రీ జయప్రకాశనారాయణగారి అర్జీ అలక్షింపు చేటికి వాయిదాపడి ఉన్నది. మళ్లీ రేపటికి వాయిదా వేశారు.

ఈయన తరఫున కరూరుగారితోబాటు వాదించుటకు భూలాభాయి దేశాయిగారికి గూడా అనుమతి లభించింది.

జార్జిరాజు ఉపన్యాసంపై కామన్సు సభలో జరిగిన చర్చ సందర్భంలో చర్చిల్ ఇట్లా ఉపన్యసించాడు: ఈ సభ్యులూ, ఈ దేశస్థులు యుద్ధం త్వరలోనే ముగిస్తుందనుకోవడం ప్రమాదకరమని హెచ్చరిస్తున్నాను. కొన్ని నెలలక్రితం నేను జర్మనీ యుద్ధం జనవరి ఫిబ్రవరి మాసాలవరకూ సాగవచ్చని చెప్పివున్నాను. సభలో చాలా నిరుత్సాహం కనపడింది. వెంటనే, శీతకాలం చివర్లోగానీ, వేసవి కాలం మొదట్లోగానీ యుద్ధం ముగిసు వచ్చని సూచించాను. ఇదంతా కేవలం ఊహ మాత్రమే. ఇప్పుడు నేనేమైనా చెప్పదలిస్తే చేసే మార్పేమిటంటే, 'వేసవి కాలం మొదట్లో' అన్న దానిలో ఆ 'మొదట్లో' అన్నదానిని తీసివేయడం. పశ్చిమాన బ్రహ్మాండమైన యుద్ధం జరుగుతోంది. దానివల్ల అనేక ముఖ్యమైన లాభాలు లభించాయి. ప్రతిచోటా జర్మన్లను వెనక్కి నెట్టడమయింది. మెట్జ్, స్ట్రాస్‌బోర్గులు వశమవడం అద్భుతం. అమోఘం.

ఫ్రెంచిసైన్యం తిరిగి తలయెత్తి ఫ్రాన్సు జీవితంలో ప్రధానపాత్ర వహిస్తుందన్న విశ్వాసం వమ్మవలేదనీ, ఆ సైన్యం సాధించిన విజయాలే అందుకు సాక్ష్యమనీ ఆయన అన్నాడు.

#### వాతావరణ ప్రభావం

వాతావరణం ప్రతికూలంగా ఉండడం వల్ల బ్రిటిష్, అమెరికన్ సేనలకు చాలా చిక్కులు కలిగాయి. బురద చాలా ఆటంకం కలిగించింది. మిత్రసేనలు జర్మన్లను ఇంకా రైన్ అవతలకు తోమివేయలేకపోయినాయి. యుద్ధం మాత్రం తీవ్రంగా జరుగుతోంది. జర్మన్లకు విపరీతనష్టాలు కలుగుతున్నాయి.

ఇవ్వాళ సేను యుద్ధపరిస్థితి సమీక్ష చేయదలచలేదు. క్రిస్మస్ తర్వాత మరల్నీ సమావేశమైనప్పుడు ఆ పని చేద్దామని అనుకుంటున్నాను. అప్పుడైతే నా స్తబ్ధసంగతులను, మీకు సంతోషం కలిగించగల వార్తలను, మీకు తెలపడానికి వీలుంటుంది మీకు ఇష్టం కాని సంగతులనైనా వారే మీకు తెలుపడానికి నేను వనుదీయగల్గిన విషయం మీకు తెలిసిందే గా. లోగడ అనేకపర్యాయాలు నేను అట్లా చెప్పేవున్నాను కూడా. అదిధంగా మీలో ఒక ఉద్రేకాన్ని కలిగించగలిగాను కూడా. ఆ ఫలితమే నేడు మనం అందరం సంతోషంగా చెప్పుకుంటున్న ఈ విజయాలు.

2-వ పేజీ చూడుడు

## రష్యన్‌సేన డాన్యూబ్‌దాటింది

### నదిఒడ్డున సువిశాలమైన స్థావరం

మాస్కో, నవంబరు 29: రష్యన్ సేనలు డాన్యూబ్ నదిని దాటినవని సోవియట్ ప్రకటన తెలియజేస్తున్నది. నది ఒడ్డునవున్న మొహెక్స్, పెక్స్ అనే రెండు పట్టణాలు రష్యనుల వశమైనవి. 90 మైళ్లనిడివి, 25 మైళ్ల వెడల్పుగల స్థావరాన్ని డాన్యూబ్‌నది ఒడ్డున రష్యనులు స్థాపించుచున్నారు.

పెక్స్‌పట్టణం హంగరీలో ప్రధానరహదార్లకు కూడలి. ఇది డాన్యూబ్ నదికి 25 మైళ్లు పశ్చిమంగా వున్నది. రష్యనుసేనల అగ్రభాగాలు ఈ పట్టణానికిమూడు దిశల నుంచి ముందుకు చొచ్చుకుపోతున్నవి. మొహెక్స్ పట్టణం పెక్స్‌కు 28 మైళ్లు పశ్చిమంగా వున్నది.

మొహెక్స్ పతనమైందని జర్మనులు రెండు రోజుల క్రితమే ఒప్పుకొన్నారు. మొహెక్స్‌కు బుడాపెస్టుకు దూరం 110 మైళ్ళు. ఇది యుగోస్లావియా సరిహద్దుకు 10 మైళ్లలో వున్నది.

ఈశాన్యహంగరీలోనూ చెకోస్లవాకియాలోనూ రష్యనుసేన విజృంభించి ముందుకు పోతున్నది. చెకోస్లావాకియాకు, దక్షిణ పోలెండుకు మధ్యగా వున్న కనుమను పట్టుకోడానికి జనరల్ పెట్రోవ్ సేనలు డ్యూక్లానదిపద్దా విజృంభిస్తున్నది.

### రష్యన్ విజృంభణ

డాన్యూబ్‌నది ఒడ్డున ఏర్పరచుకున్న బ్రహ్మాండమైన స్థావరంనుంచి రష్యనులు పశ్చిమ హంగరీని, బుడాపెస్ట్ నగరాన్ని స్వాధీనపరుచుకోవానికి విజృంభిస్తున్నారని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. ధారావాహినిగా అదనపు రష్యన్ బలాలు వచ్చి చేరుతున్నవి. ఇక్కడ స్టాలిన్ చేస్తున్న దుర్భేద్య వ్యూహంలోని లక్ష్యాలేమిటో చూచాయగా తెలుస్తూనే వున్నవి. బుడాపెస్టుపై దెబ్బ తీయడానికి జనరల్ మలినోవ్‌స్కీ సేనలు కూడా సమాయత్తపడుతున్నవి.

జనరల్ టోల్బుఖిన్ సేనలు బుడాపెస్టుకు వాయవ్యంగా 25 మైళ్లలో వున్న రహదార్లకూడలికి పోస్వార్ పై విజృంభిస్తున్నవి. వియన్నా నగరంపైకి పర్యవసానంగా జరిగే అడకత్తెరవ్యూహంలో ఇదొక భాగమే.

## కొత్త ఇటాలియను మంత్రివర్గం

### ఆరుపార్టీలమిశ్రమమంత్రివర్గం

రోము, నవంబరు 29: ఇటలీప్రభుత్వ నూతన మంత్రివర్గమును ఏర్పాటుచేయవలసినదిగా, సీనరు బొనోమీగారికి అంబర్టో రాకుమారుడు అధికారమిచ్చుటకు నిశ్చయించారని ఇటాలియను ప్రభుత్వాధికారి యొకరు నేడు సూచించారు. సీనరు బొనోమీగారు ప్రధానమంత్రిగా నుండి దేశములోని ఆరుపార్టీల తాలూకు ప్రతినిధులను తమ మంత్రివర్గములో చేర్చుకుంటారు.

రాజవంశాభిమానం గల పక్షముల ప్రతినిధులకును, మంత్రివర్గంలో చేరేటటువంటి ఆరు పార్టీల తాలూకు గాక తదితర పార్టీల ప్రతినిధులకును అంబర్టో రాకుమారుడు నేడు సందర్శనమిచ్చి మాట్లాడెను.

### మాస్కోకు డిగాల్ వయనం

పారిస్, నవంబరు 29: గాలిపాటు సరిగాలేనందున జనరల్ డిగాల్ బాకూ వదలి రైలులో మాస్కో పోయినాడు. అక్కడికి శనివారం చేరుకోగలడు.

## జర్మన్ దక్షిణశ్రేణి విచ్ఛిన్నం

### సార్ బొగ్గుగనులలో కొన్ని మిత్రవశం

### విన్‌స్టన్ చర్చిల్‌కు 70 ఏళ్లు వచ్చాయి

లండను, నవంబరు 30: విన్‌స్టన్ చర్చిలుకు నిన్నటితో 69 ఏళ్లునిండి, ఇవ్వాళ 70 ప్రారంభమైంది.

ఈ జన్మదినోత్సవ సమయానికి చర్చిల్ లండనులోనే ఉండడం బ్రిటిషువారికి ఎంతో సంతోషకారణమయింది. ఈ సమయానికి ఆయన ఎక్కడ ఉండడం సంభవిస్తుందో అని చాలామంది అనుకున్నారు.

70 ఏళ్ల ప్రాయంలోకూడా చర్చిల్ దృఢంగా ఉన్నాడు. అతని శక్తిసామర్థ్యాలతోటివారినీ, వారి దేశాన్నీ, దేశం డాక్టర్లనీ విస్మయాన్ని చేస్తున్నాయి.

లండను, నవంబరు 29: మూడు నెలల క్రితం దుర్గశ్రేణిలో అధికభాగాన్ని అధిగమించిన అమెరికన్ తృతీయసైన్యం జర్మనీ సరిహద్దు పొడవునను, సరిహద్దుకుఅర్ధంగానూ 35 మైళ్ళ రంగంలో పునర్విజృంభణ సమాయత్త పడివున్నదని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. ప్రస్తుతం అమెరికన్ సేనలు సార్ మండలం అంచుకు చేరినవి. సార్ మండల సమీపప్రాంతమంతా పెద్ద పెద్ద బొగ్గుగనులకు ఖ్యాతిగాంచింది. ఈ గనులలో చాలాభాగం ఇప్పటికే అమెరికన్ సేనల హస్తగతమైనవి.

దక్షిణదిశన జనరలు పాచ్ సేనల వామపార్శ్వం విశాలరంగంలో వోజెస్ పర్వతపాదాల ద్వారా ముందుకు తోసుకుపోతున్నది. ఈ అమెరికను సేనల అగ్రభాగాలు స్ట్రాస్‌బర్గుకు వాయవ్యంగా 28 మైళ్లలో వున్న ఇంగ్వీలరు అనే పట్టణాన్ని చేరినవి. అమెరికను సప్తమ సైన్యం యుద్ధరంగ మంతటా పురోగమిస్తూన్నదని సప్తమ సైన్య రేడియో స్టేషను ప్రకటిస్తున్నది. ఫ్రెంచిసేనల శీఘ్రపురోగమనం ఫలితంగా దక్షిణదిశన జర్మనుల పలాయనమార్గం నానాటికీ కురుచై పోతున్నది.

### వోస్జెస్ రంగంలో

ఆల్సేస్ పర్వతాలకు ఉత్తరంగా, దక్షిణంగా మిత్రసేనల విజృంభణ ఫలితంగా వోస్జెస్ రంగంలో ఫాన్‌రుండ్ స్టెడ్ శ్రేణి విచ్ఛిన్నమౌతున్నదని సుప్రీమ్ కార్యాలయంనుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. దక్షిణాన జర్మనీ నడిగడ్డకూ, మిత్రశ్రేణికీ మధ్య ఉన్నది.

2 వ పేజీ చూడుడు

## దూరప్రాచ్యానికి అదనపుసేన

### బ్రిటిష్ పార్లమెంటులో రాజుగారి ఉపన్యాసం

లండను, నవంబరు 28:

పార్లమెంటు నూతన సమావేశాన్ని ప్రారంభిస్తూ జార్జిరాజు ఇట్లా ఉపన్యసించాడు: జపాన్‌ను భారతదేశం నుంచి వెనక్కు తరిమివేయడం అయింది. పసిఫిక్‌లో ఇంకా జపాన్‌వారి చేతుల్లో ఉన్న ప్రదేశాలను ఊడలెక్కోకోవడానికి మా అమెరికన్ మిత్రులు ప్రయత్నిస్తున్నారు. ఆ ప్రాంతానికి ఇక్కడ్నుంచికూడా సాధ్యమైనంత మందిని వీలైనంత వేగంగా పంపాలని ఉద్దేశిస్తున్నాం.

గత సంవత్సరంలో మిత్రమండలికి అసాధారణమైన విజయాలు లభించాయనీ, ఇక ఇప్పుడు వారు ప్రపంచప్రజల కందరికీ శాంతిని సమకూర్చగల అంతిమ విజయాలపట్ల విశేషవిశ్వాసంతో ముందుకు చూస్తున్నారనీ జార్జిరాజు అన్నాడు.

#### వరప్రసాదం

పశ్చిమ యూరప్‌లోని వివిధరంగాలనుగురించీ, ఇటలీని గురించీ, రష్యన్ మిత్రుల అద్భుత సాహస కృత్యాలను గురించీ చెప్పినమీదట జర్మనీపై తూర్పునుంచీ, పడమటినుంచి ముట్టడి జరిగిందనీ, ఇప్పుడు ఆదేశపు సైనికులను ఒకనూడిన విమర్శస్థితి భగవంతుని దయవల్ల మిత్రమండలి ఆయుధబలానికి సమకూరిన వరం యొక్క ప్రసాదమనీ ఆయన అన్నాడు

మిత్రమండలి నాయకులమధ్య ఏర్పడివున్న అవిచ్ఛిన్నస్నేహం దురాక్రమణదారుని ఓటమికి త్వరలో దారి తీస్తుందనీ, యూరప్‌లో యుద్ధం పూర్తికావడంతోడనే యుద్ధానంతరం శాంతికి పునర్వర్తన ప్రారంభమౌతుందనీ ఆయన అన్నాడు.

తర్వాత బ్రిటిషుప్రజలకు ఆ ప్రభుత్వం సమకూర్చదలచిన శౌర్యాలను గూర్చి ఆయన ఉపన్యసించాడు.

#### జార్జిరాజుగారి ఆభీష్టం

పార్లమెంటు పాతసమావేశాన్ని ముగింపుచేస్తూ జార్జిరాజు యిట్లు ఉపన్యసించాడు:

'ఈనాడు మన మున్న పరిస్థితినుంచి వెనక్కు పరామర్శకుంటే కనపడే అద్భుతవిజయపరంపరకు కారణం బ్రిటన్‌కూ ఇతర మిత్రులకూ మధ్యనున్న గాఢతర స్నేహమే.

తర్వాత ఆయన వివిధయుద్ధరంగాలలోని ప్రస్తుత పరిస్థితి పర్యాలోచన చేశాడు

'జయానంతరం వివిధదేశాలమధ్య సహకార సామరస్యాలు ఉండేటట్లు చూడడం తన అభీష్టమని ఆయన అన్నాడు' రాయిటర్.

#### శత్రుదాడులు

లండన్, నవంబరు 21: శత్రువు దక్షిణ ఇంగ్లండుపై బాంబులు వేశాడు, జననాని అస్తిత్వం వాటిల్లినవి.

## కెనడాలో అలజడి

### ప్రధానమంత్రి నెగ్గవచ్చును

ఒటావా, నవంబర్ 29: విదేశాలకు క్రొత్తగా సైన్యబలాన్ని పంపాలనేవిషయాన్ని పురస్కరించుకొని కెనడాలో కలిగిన అలజడికి ప్రధానమంత్రి కిట్టుకుని సాధించినట్లే ఎంచవచ్చు. ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా విమర్శిస్తూవస్తున్న కొన్నరాల్స్‌టన్ కూడా ప్రభుత్వ యుద్ధధృక్పథానికి మోకరించవచ్చును. చర్చ రేపు కూడా సాగి వారాంతాన విశ్వాసతీర్మానం జరగనుంది.

#### సైనికుల అల్లరులు

ఒటావా, నవంబరు 29: ఫ్రెంచి కెనడియన్ పట్టణాలు తిరిగి ఇవ్వాళ గందరగోళం చేసినవి. వాంకూవరుకు 450 మైళ్లు దక్షిణాన ఉన్న కెలోనా అనే బ్రిటిషు కొలంబియానగరంలో ఈ అల్లరులు జరిగినవి. నగరం పదిలపోవ సిద్ధంగా ఉన్న పటాలాను దేశరక్షణ సైనికులు అటకాయించి శిబిరాల్లోంచి బైటకు రానీయలేదు. రైళ్లు ఆగక ఉండిపోవలసి వచ్చింది.

## గుళ్ళో బందిపోటు

పూనా, నవంబరు 30: ఇక్కడికి నూరుమైళ్ళదైగా ఉన్న నమస్థానులో శ్రీ పరసింహదేవాలయం ఉంది. అక్కడ మూడునాలుగు నోజుల క్రితం సాయంత్రం పదిమంది బందిపోటు కొంగలు ఏడుగురుండగా వచ్చి తొలిజామున సర్దార్ బింయాక్కడు ఇంట్లోపడి అయనకీ గుడికీ చెందిన 15 వేల రూపాయల ఖరీదుచేసే నగలను తీసుకుపోయారు. గొడ్డలితో ఓ నౌకరును కొట్టారు. ఇంటిదగ్గరుండుకు నిర్వీర్యత్వం చేసి నగలు లాక్కున్నారు.

## భారతవ్యాపార నౌకాభివృద్ధి

### యుద్ధానంతరం ప్రభుత్వ సంకల్పం

(స్వకీయ విలేఖరి)

ఢిల్లీ, నవంబరు 29: యుద్ధానంతర పునర్నిర్మాణ విధాన నిర్ణయకమిటీ, బొంబాయి నగరమందు డిశంబరు 7 వ తేదీన సమావేశమవుతుంది. ఈ సభకు ఇండియా ప్రభుత్వ వ్యాపారశాఖాధ్యక్షుడున్నూ అతని కార్యదర్శియను రామసంద్రాగారున్నూ ఈ కమిటీకాలూకు ఇద్దరు జాయింటు కార్యదర్శులు (1) సుఖంతాక్కారుగారు (2) జనుకగారు హాజరవుతారు. ఈ కమిటీసభ్యులు చర్చించవలసిన ముఖ్యాంశములగల విషయవివరణ పత్రమొకటి వారికి అందజేయబడినది. ఈ విషయవివరణపత్రములో యుద్ధానంతరం ఇండియా గవర్నమెంటువారు భారతదేశపు వ్యాపార నౌకాగణమును వృద్ధిచేయవలసిన అవశ్యకతలయన్నూ అందుకై అవలంబించవలసిన పద్ధతియన్నూ యీ క్రింది తీరుగా వివరింపబడినవి.

ప్రపంచ సముద్రప్రయాణ మార్గములయందు భారతదేశం చాలా ప్రధానమైన ఆయువుపట్టువంటిస్థానమును ఆక్రమించనున్నది. భారతదేశపు కోస్తాప్రాంతము విశేషంగా విస్తరించిఉంది. అయినప్పటికీ భారతదేశానికి సొంత వ్యాపార నౌకాగణము అత్యల్పంగా ఉంది. ఈ సంగ్రామానికి ముందు భారతీయ వర్తకనౌకలు 50 కంటె ఎక్కువలేవు. వీనిపెరిగి ప్రమాణం 3, 80,000 టన్నులు మాత్రమే. ఈ వర్తక నౌకాదళం విషయంలో భారతదేశం చాలా హీనస్థితిలో ఉన్నది. కనుక యుద్ధానంతరం భారతదేశ వర్తక నౌకాదళమును వృద్ధిచేయుటకు ఇండియా గవర్నమెంటువారు సంకల్పించి యున్నారు.

ఇంతవరకున్నూ ప్రీమురులమీద ఇంజనీర్లుగా పనిచేయుగల భారతీయులను తర్ఫీదుచేయుటకై జనిసిస్ అనే నావ నౌక

(2-వ పేజీ చూడుడు)


1839 సం॥ నుండి నాణ్యములో అద్వితీయమైనది!




ప్రపంచములో శ్రేష్ఠమైనది
షణ్ముగం నస్యం
ఇమిటేషన్లు నివారించుటకు
ప్రపంచపు ట్రేడు మార్కు పైదృష్టి నుంచుడు
జనరల్ షణ్ముగం నస్యం కంపెనీ
పోష్టు బాక్సు నంబరు 140. మద్రాసు

## ప్రకటన

విశాఖపట్టణములో మా ఆంధ్ర దిన, సచిత్రవార, భారతిపత్రికలను వారి స్వంత బాధ్యతపై ఆమ్ముటకు శ్రీఅల్లంరాజు సత్యనారాయణ మూర్తిగారిని శ్రీ యస్. సూర్యనారాయణగారి స్థానే మా న్యూస్ వెండరుగా ది. 1-12-1944 తేదీ నుండి నియమించినాము

మేనేజరు.


## గంటల పంచాంగం

తారణ సం॥ మార్గశిర బ॥ ద్వితీయ 1944 సం॥ డిసంబరు 1 శుక్రవారం సం॥ ద్వి తె 5-8 మృ రా 10-38 వర్జ్యం తె 7-4 మొ

బ॥ తృతీయ డిసంబరు 2 శనివారం శ॥ తృ తె 4-43 అర్ధ రా 10-43 శే వర్జ్యం ఉ 8-41 తిరిగివర్జ్యంలేదు.

# ఆంధ్రపత్రిక

తారణ సం॥ మార్గశిర బ॥ ద్వితీయ శుక్రవారము

## ఒక్కమాట అయినా!

గాజుగారి ప్రసంగంతో పార్లమెంటు సభయొక్క ఉపక్రమణంగాని, ఉపసంహారంగాని జరపటం ఆంగ్లసంప్రదాయం. ఈ సంప్రదాయాన్ని అనుసరించి నిన్నా, మొన్నా రెండురోజులు రాజుగారు ఉపన్యసించారు. అదివరలో బ్రిటిషు ప్రధాని చర్చిలుగారు గానీ, తక్కిన బ్రిటిషురాజ్యాంగ వేత్తలుగానీ ప్రకటించని అపూర్వ విషయాలేవీ సార్వభౌముని ప్రసంగంలో గోచరించవు. అందుదాహరించబడిన సామాన్యాంశాలకైనా కామన్సులో నిన్న చర్చిల్‌గారు చేసిన ఉపన్యాసాన్ని జోడించినప్పుడు సమతూకం ఏర్పడుతుంది.

గతించిన సంవత్సరకాలంలో మిత్రమండలి సాధించిన విజయాలను రాజుగారు ఘనంగా పేర్కొనడంలో గాని, వీటిని ఆధారంగా పెట్టుకొని అంతిమ విజయంలో స్థిరమైనవి శ్వాసం ప్రకటించడంలో గానీ ఆశ్చర్యపడవలసిందేమీ లేదు. మొన్న బ్రిటిషు ప్రభుత్వం చేసిన ప్రకటనను బట్టి, ఈ అయిదేండ్ల యుద్ధంలోనూ బ్రిటిషు ప్రజలూ, బ్రిటిషు సైనికులూ, విజయసిద్ధికై చేసిన అపారమైన త్యాగంకూడా సగర్వంగా ప్రకటించుకోదగిందే; సందేహంలేదు.

సాధ్యమైనంత త్వరలో బ్రిటిషు బలం యావత్తూ జపానును వోడించటానికి అయుత్తం కాగలదని రాజుగారు తమ ప్రసంగంలో నొక్కి చెప్పారు. ఐరోపాయుద్ధం మాత్రమే బ్రిటిషు వారికి సంబంధించినదీ, జపానును గొంచవలసిన బాధ్యత అమెరికా వారిదేనని, అందుచేత జర్మనీ జయింపబడటంతోటే బ్రిటను యుద్ధంలోనుంచి విరమించుకొంటుందన్న అనుమానాలను పారిగించేటందుకై రాజుగారి విషయాన్ని ఇంత ప్రధానంగా వక్కాణించి పుండరోచ్చుబిరోపాయుద్ధానంతరం జపాను విషయం మరవలేదని చర్చిల్‌గారు తమ ఉపన్యాసంలో జపానును గురించి యథామాత్రంగా స్పృశించి పోదలిచినప్పటికీ, ఐరోపాయుద్ధం త్వరలో ముగుస్తుందనే భావం ఎవ్వరికీ వుండరాదని మాత్రం గట్టిగా హెచ్చరించారు.

మరొక్కవిషయంలో కూడా చర్చిల్‌గారి హెచ్చరిక గమనార్హం. ఐరోపా యుద్ధం ముగియటమే తడవుగా, జపాను యుద్ధానికి అంకురాయంకలగకుండా, బ్రిటిషువారు పునర్నిర్మాణ కార్యక్రమానికి పూనుకోగలరని చెప్పుతూ, బహుముఖమైన బ్రిటిషు పునరుద్ధరణ విధానాన్ని రాజుగారు వివరించారు. యుద్ధానంతరం చేయదగిన పునరుద్ధరణ కార్యక్రమాలను గురించి ఇప్పుడే కలతచెందవద్దనీ, యుద్ధం నుంచి దృష్టి నివ్వడం మరల్చనవద్దనీ చర్చిల్‌మంత్రి హెచ్చరిస్తున్నాడు. ఈ రెండు అభిప్రాయాలు పరస్పర విరుద్ధమైనవి కావు. కాని, చర్చిల్ ప్రధాని అతిజాగరూకతను ప్రబోధిస్తున్నాడు.

బ్రిటిషు సామ్రాజ్యంలో జరిగిన యుద్ధప్రయత్నాన్ని సార్వభౌముడు ప్రస్తుతించాడు. బర్మా యుద్ధంలో భారతసైనికులుచూపిన ధైర్య సాహసాలను ప్రశంసించాడు. బ్రిటిషు మంత్రులకూ తక్కిన సామ్రాజ్యాంతర్గత దేశప్రతినిధులకూ జరిగిన సంభాషణల వల్ల బ్రిటిషు సామ్రాజ్యస్థ ప్రజలలో ఐకమత్యం వృద్ధి చెందిందని సంతోషించాడు. కాని భారత దేశంయొక్క భవిష్యత్తునుగురించి ఒక్కమాటయినా సార్వభౌముడాడలేదు. వీ లైనంత త్వరలో బ్రిటను తన ఎగుమతి వ్యాపారాన్నీ, తన పరిశ్రమలనూ పునరుద్ధరించుకోటానికి వుబలాటపడుతున్న దేగాని, భారత సమస్యను మాత్రం బ్రిటిషువారిప్పటిలో తలకెక్కించుకో రనటానికి ఇంతకంటె నిదర్శనం అక్కరలేదు. భారత ప్రభుత్వంనా రవలంబించే విధానంకూడా ఇందుకు భిన్నంగాదు. యుద్ధం ముగిసేవరకు భారత సమస్య పరిష్కరింపబడదని, రాజప్రతినిధి సందర్శనానంతరం, శ్రీ సావర్కారు గారు చేసిన ప్రకటన ఈ అభిప్రాయాన్ని మరింత బలపరుస్తున్నది. జపానుపై ఇకముందు జరగవలసిన సమరసన్నాహంలో భారతీయుల సంపూర్ణ సహకార, సానుభూతులను పొందదలచినచో, ఈ బ్రిటిషు వైఖరి ఎంత త్వరలో మారితే అంతమంచిది.

## నిర్మాణకార్యక్రమమును దీక్షతో అమలుచేయుడు

### విద్యార్థులకు మహాత్ముని కార్యదర్శి సందేశము

అలహాబాదు, నవంబరు 29: డిసెంబరు 2, 3 తేదీలలో యిచ్చట జరుగనున్న అలహాబాదు విద్యార్థుల సభవారికి గాంధి మహాత్ముని కార్యదర్శి ఈక్రింది సందేశము పంపియున్నారు: 14 అంశములతో కూడియున్న కార్యక్రమము గాంధిజీకి అత్యంత ప్రియమైనది. మీరు దానిని అమలుచేసి, సృష్టిపరీక్షతో కొనసాగింపగలిగినయెడల స్వాతంత్ర్యమునకు, శాంతికి, అభివృద్ధికి తోడ్పడినవారయ్యెదరు. దేశ స్వాతంత్ర్యమునకై కృషిచేయువారికి మీ నిరంతరజయవాదములు." (అ. ప్రె)

### మహాత్మునితో అంబేద్కరుగారి సంభాషణలు

వార్ధాగంజి, నవంబరు 29: శ్రీ సి. రాజగోపాలాచారిగారు జీవుగూడ మహాత్ముని కలిసికొని మాట్లాడిరి.

డా॥ మహమ్మద్ గారు లేదు చికిత్సకై బెంగుళూరు బయలుదేరి వెళ్లనున్నారు. (అ. ప్రె)

### చాంగ్ కై షేక్ సతి

వాషింగ్టన్, నవంబరు 29: చాంగ్ కై షేక్ భార్య అమెరికాలో నివాసం ఏర్పరచుకుంటుందనేవార్త పట్టి అబద్ధం అని చీనా ఉపప్రధాని డాక్టర్ కంగ్ నేడు తెలిపారు.

## నాన్‌కాన్‌గ్రామం ఆక్రమణ

### కలేవా వద్ద శత్రువు మొండిగా పోరాడే సూచన

క్యాండీ, నవం 29: అసోసియేటెడ్ ప్రెస్ ప్రత్యేక విలేఖరి ఆలెన్ హూగ్‌ఫన్ గారు యీ క్రాస్తున్నారు:

బర్మాలో మిత్రసేనలు గతవత్సరం టామోనుంచి కిట్టాసుద్వారా ఇండిట్ల ప్రదేశంలోకి చొచ్చుకొని పోగల్గిన స్థలం యిపుడు 14 వ మిత్రసేన కొత్తపాటు ప్రారంభించింది. పని ఫలితంగా నాన్‌బాసకు 3 మైళ్లు ఆగ్నేయంలో యుండే నాన్‌కాన్ గ్రామం మిత్రబలాలవశమైంది.

ఈ రంగాన మరీ దక్షిణంగా కలేవా వద్ద శత్రుసేనలు మొండిగా నిలిచి పోరాడుటకే సంకల్పించుకొని యున్నట్లు తోచుచున్నది అదికూడా బహుశా మిత్రసేనలకు సాధ్యమైనంత యెక్కువకాలం ఆటంకపరచుటకే అయియుండవచ్చు. ఏలవనగా కలేవాలోని మందు కోశీలను శత్రువు యిదివరకే ప్రేల్చివేస్తూ ఉన్నట్లు మిత్రపక్షమానికులు గస్తీ చూచిరావడంబట్టి కలేవా రక్షించుకొనే ఉద్దేశం జపానువారికి బహుశా యున్నట్లు తోచదు.

(అ. ప్రె)

## సింగరేణిగనుల క్రయం

హైదరాబాద్ (దక్కన్), నవం 29: హైదరాబాద్ ప్రభుత్వంవారు సింగరేణి బొగ్గుగనులను క్రయం చేసిన విషయమై వివరాలు వెలువడినాయి. నిజాం ప్రభుత్వ ఆర్థికసభ్యుడు జనాబ్ సులాన్ మొహమ్మద్ నిన్న నొక పత్రికాగోష్ఠి నేర్పరచి ఈ వివరాలను వెల్లడించాడు

ఈ గనులను కొనడంలో ప్రభుత్వం ఒక కోటీ పదిలక్షలను వెచ్చించింది దానికి బ్రతిగా, కంపెనీకి ఉన్న ఒకకోటీ ముప్పయిరెండు లక్షల రూపాయల విలువగల ఆస్తిపాస్తులు ప్రభుత్వానికి లభించాయి. అంటే దాదాపు 22 లక్షల నికర లాభం అన్నమాట. పైగా, ఆ కంపెనీ షేర్లలో ఎనభై ఎనిమిదిన్నర శాతాంశపు షేర్లపై ప్రభుత్వానికి యాజమాన్యం వచ్చింది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో లభించే బొగ్గు ఒక చెయ్యి మీలియన్ల టన్నులుంటుందని అంచనా.

హైదరాబాద్ సంస్థాన పారిశ్రామికాభివృద్ధికి బొగ్గు అత్యంత అవసరం. కనుక దానిమీద ప్రభుత్వానికి అధికారం ఉండాలి. అందుకనే ఈ క్రయం జరిగింది.

## అంతర్జాతీయ కార్మిక సభ

### కార్యవర్గ సమావేశం

(నిన్నటి తరువాయి)

న్యూఢిల్లీ, నవంబరు 28: అంతర్జాతీయ కార్మిక మహాసభ పరిపాలకవర్గ సమావేశం లండనులో వచ్చే సంవత్సరారంభంలో అనగా జనవరిమాసంలో జరగును. పారిశ్రామిక కమిటీలను ఏర్పాటుచేయుట, యుద్ధం ముగిసి సంధిపత్రము వ్రాసికొనేటప్పుడు ప్రజాసామాన్య జీవితాధయముల గూర్చిన ఏర్పాటులను ఆ సంధిపత్రములో పొందుపరచుట అంతర్జాతీయ కార్మికసభ వేర్వేరు భూమండలములకు వేర్వేరు శాఖలుగా ఏర్పడి వ్యవహరించుట, వారి కుల సౌకర్యవిషయములు, మున్నగునవి చర్చింపబడును. ఇండియాతరఫున ఆ సభకు లండనులోని ఇండియా హైకమీషనరు హాజరు కాగలడు.

అసియాఖండ రాజ్యాలకు సంబంధించిన అంతర్జాతీయ సభ యొకటి ప్రత్యేకముగా సమావేశం కావలెననియు, అదేరీతిగా వేర్వేరు భూమండలములకు వేర్వేరు శాఖలుగా అంతర్జాతీయ సభలు జరగవలెననియు, ఫిలడెల్ఫియాలో జరిగిన అంతర్జాతీయ కార్మిక సభయందు నిర్ణయింపబడెను.

ఈ విధంగా ప్రత్యేక అంతర్జాతీయ సభ జరుపుట అవసరమని భారతీయ ప్రతినిధులు భావిస్తున్నారు.

స్టీమర్లమీద నావికులుగా పనిచేసే లస్కరుల సాధక బాధకముల విషయమై భారతదేశం శ్రద్ధవహించుచున్నది. నావికాసౌకర్యములు గూర్చిన అంతర్జాతీయ నియమావళి యొకటి యుండవలెనని నావికా వ్యవహార పరిశీలన కమిటీవారు తమ నివేదికలో సూచించియుండిరి. ఈ నివేదికను లండనులో సమావేశమయ్యే అంతర్జాతీయ కార్మిక మహాసభ పరిపాలకవర్గము వారు పరిశీలిస్తారు.

## పార్లమెంటులో చర్చ

1 వ పేజి తరువాయి

ఇదంతా ఎందుకు చెపుతున్నానంటే, అప్పుడే యుద్ధగురించి నిర్లక్ష్యపరహించరాదని మిమ్మల్ని హెచ్చరించటానికే. పునర్నిర్మాణం, ఇత్యాది శాంతికాల విషయాలపైపుగృష్టిమళ్లించడానికి ఇంకా సరైన సమయం రాలేదు. మనదంతా దృష్టి ఇప్పుడు యుద్ధమీదే లగ్నమవాలి. మిగతా అన్నిటినంగతి తర్వాత ఆలోచించవచ్చు. 1940 లో 1941 లో జర్మను మనదేశం మీదికి ఎత్తిరచ్చిన సందర్భంలో మనం ఏవిధంగా ప్రవర్తించామో నేడు తమ దేశానికి ముప్పువచ్చినప్పుడు జర్మనులు కూడా అదేవిధంగా ప్రవర్తిస్తారన్న దానిని మనం గుర్తించుకోవాలి.

ఆదికాక, జర్మనీతో యుద్ధం అయిన తర్వాత మనం జపానుతో యుద్ధంచేయవలసి ఉన్నదన్న విషయాన్ని మరువరాదు ఇప్పుడున్న సన్నద్ధతతో సామర్థ్యంతో సాంతంగెలవకూడా మనం యుద్ధాన్ని సాగించాలి.

ఈ సన్నద్ధత మనదేశంలో మన మధ్యనే కాదు మిత్రమండలిలోని వివిధ రాజ్యాల మధ్యకూడా ఉండాలి. ఈ సందర్భంలో మిత్రమండలిమధ్య ఈ నాడున్నంత ఐక్యభావం ఎన్నడూలేదని చెప్పడానికి నేను చాలా సంతోషిస్తున్నాను.

### ఆర్థర్ గ్రీన్‌వుడ్ ఉపన్యాసం

చర్చిల్ ముగించినపిదప ఆర్థర్ గ్రీన్‌వుడ్ ఇలా ఉపన్యసించాడు: "ఈ యుద్ధం ఒకటే యుద్ధం. రెండు యుద్ధాలుకావు. ప్రపంచంలో నలుమూలలవున్న మన మిత్రులూ మన శత్రువూ మనమన రాజకీయ ఉద్దేశాలు. ఎట్లాటివైనప్పటికీ జపాన్ సైన్యం పూర్తిగా నాశనం అయేవరకూ కంకణ విసర్జనం చేయజాలదన్న ఈ సభవారి దృష్టాన్ని అంగీకరించితీరాలి. ఈ యుద్ధం యెన్నాళ్లు జరిగినప్పటికీ, యీ దేశంలో ఏ రకపు ప్రభుత్వం ఉన్నప్పటికీ, పరప్రాన్యాయ యుద్ధాన్ని కొనసాగించటానికి యీసభ యెప్పుడూ ఏకగ్రీవంగా సాయపడుతుంది.

### నాయకత్రయ సమావేశం

చర్చిల్, స్టాలిన్, రూజ్‌వెల్టులు త్వరలోనే సమావేశమై తారని నాఆశ. యుద్ధతంత్రాలకు సంబంధించిన నిర్ణయాల అనంతరం వీరు భవిష్యత్ప్రపంచకల్యాణం కొరకు పాటుపడగల వ్యవస్థ నొకదానిని ఏర్పరచేవిషయమై ఆలోచించాలి. పట్టిమున యుద్ధం పూర్తి అవడంతోడనే ఈ వ్యవస్థపనికి పూనుకోవాలి. యుద్ధసమయంలో ఏర్పడిన స్నేహబంధాలు శాంతిసమయంలో విచ్ఛిన్నమవడమునేది ఘోరమైన నేరం. అంతేకాదు మహాకిరాతకం."

### హాలండుపై దాడి

లండన్, నవంబరు 29: నేడు ఆర్. ఏ. యఫ్. స్పిట్‌ఫైరు హాలండుపైకి పోయి అక్కడున్న వి-2 అయుధ నివేశ ప్రసారక స్థలాలపై దాడి సల్పినవి. రొన్నితావులు మంటలు మండుతూన్నవి.

## బ్రిటిష్ ఎగుమతి వ్యాపారము

### కిన్స్‌రాయబార ఫలితం

#### నిర్బంధాల సడలింపు

వాషింగ్టన్, నవంబరు 29: బ్రిటిషు ఎగుమతి వ్యాపార విధానంపైవున్న నిర్బంధాన్ని సడలించే విషయంలో బ్రిటను అమెరికాలమధ్య సంపూర్ణ ఏకాభిప్రాయం కుదిరినట్లు రాయిటర్ ప్రత్యేకలేఖరి వ్రాస్తున్నాడు. అమెరికాకు కీన్స్‌వెళ్లి జరిపిన రాయబారాల ఫలితంగానే ఈ ఏకాభిప్రాయం చేకూరినటులూకూడా తెలుస్తున్నది. ఈ సడలింపును అనుసరించి బ్రిటను అమెరికానుంచి ఉచితంగా అరువులు విధానంక్రింద తెప్పించుకొన్న సామగ్రిని ఎగుమతిచేయడానికి వీలుండదు. అరువు, కవులు విధానంక్రింద తమపరచ్చిన సామగ్రిద్వారా తయారైన వస్తువులను బ్రిటిషు వ్యాపారపరంగా ఇక ఎగుమతి చేయడానికి మాత్రం వీలుంటుంది. ఈ విధంగా ఉపయోగించే పరికరాల ఖరీదును అమెరికాకు ఇక రొక్కంరూపంలో చెల్లించవలసి వుంటుంది. జపానుతో యుద్ధం ముగిసిపుడు అయేవరకు అరువుకవులు పద్ధతిక్రింద బ్రిటను అమెరికానుంచి సామగ్రిని (యుద్ధనిర్వహణకు అవసరమైన వాటిని) తెప్పించుకోడానికి ఈజిప్టుంబడికి అనుమతిస్తుంది.

జర్మనీతో యుద్ధం సమాప్తంకాగానే, బ్రిటను, అమెరికాలలో ఒకటి యుద్ధపరికర ఉత్పత్తిని తగ్గించడానికి కూడా ఉభయప్రభుత్వాలు ఒక మాటకు వచ్చినట.

## పశ్చిమరంగం

1 వ పేజి తరువాయి

ఈ వోజ్జెస్ శ్రేణి ఒక్కటే కాబట్టి, దీన్ని ఏ విధంగా సైనారక్షించుకోవాలని జర్మనులు తాపత్రయపడ్డారు. కాని ఈ తాపత్రయం ఫలించడం లేదు.

రైన్‌కు పశ్చిమంగా బెల్ఫోర్టు కనుమవద్ద ఉభయ ప్రాంచి దళాలు కలుసుకున్నవి. ఇక్కడ మిత్రసంబంధంలో వేలకొద్దీ జర్మన్ సైనికులు చిక్కుబడ్డారు. స్ట్రాస్‌బర్గు, మూల్‌హౌసులమధ్య చక్రాకారంలో చిక్కుకుపోయిన జర్మనులు భద్రంగా పలాయనంసాగించాలనే ఉద్దేశంతో తీక్ష్ణమైన పోరుసాగిస్తున్నారు. స్ట్రాస్‌బర్గు, మూల్‌హౌసులనుంచి విజృంభిస్తున్న ఫ్రెంచినేనలే ఆల్సేస్ దక్షిణదిశన కలుసుకోవడం జరిగింది. వోజ్జెస్ పర్వతపాదసమీప యుద్ధంలో జర్మనులు సర్వనాశనప్రమాదాన్ని ఎదుర్కొంటున్నారనే చెప్పవచ్చు. వాతావరణ పరిస్థితి క్రమేపీ అనుకూలపడుతున్నది.

డ్యూరెన్‌కు పశ్చిమంగా వున్న మీరోన్‌లోకూడా అమెరికనులు ప్రవేశించారు.

జ్యూలిచ్ సమీపంలోని కొస్వార్ పట్టణంవద్ద శత్రు ప్రతిఘటన సమాప్తమైంది. ఆకెన్‌కు ఆగ్నేయంగావున్న హర్ట్‌జెన్ గ్రామం జనరల్ హోడ్జిసేనకు వశపడింది.

కోలోన్ మైదానం అంచున డ్యూరెన్‌కు పశ్చిమంగా 4 మైళ్లలోవున్న జూగెర్‌డార్ఫ్ పట్టణంకూడా పతనమైంది.

### 30 పట్టణాల పతనం

వోజ్జెస్ – రైన్ మార్గంలో ఫ్రెంచి సేనలు మొత్తం 30 పట్టణాలను ఆక్రమించుకున్నవి. అమెరికన్ సప్తమసైన్యం స్ట్రాస్‌బర్గు దాటి దక్షిణంగా 12 మైళ్లు పురోగమించింది.

వెస్లోకు ఉత్తరాన మిత్రసేనలు మాస్ నదికి పశ్చిమంగా మిగిలి వున్న జర్మను రక్షణ స్థానాలను ఛేదించుకొంటున్నవి.

### జర్మను ప్రకటన

ఆకెనుకు తూర్పుగా హార్టజను అరణ్యతూర్పు సరిహద్దుల కోసం ప్రస్తుతం ఘోరమైన యుద్ధం జరుగుతున్నట్లు జర్మను ప్రకటన తెలియజేస్తున్నది.

ఆల్సేస్‌లో జర్మనుసేనలు దెబ్బ కాచుకునే ధోరణిలో పోరాడుతున్నవని కూడా ఇదే జర్మను ప్రకటన తెలియజేస్తున్నది.

నిమ్మగెను ప్రాంతంలో ఇనడియను సేనలు జర్మనీలో ఒక మైలు దూరం చొచ్చుకుపోయి రైషుస్వాల్డు అడవిని పట్టేశించినవని రాయిటరు ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

సెవర్నికి ఉత్తరంగా అమెరికనులు మోసెల్ నదిదాటి బ్రజెన్‌డార్ఫ్ టెటెంగ్ స్విర్వాల్లగ్ పట్టణ పరిసరాలకు చేరారు.

జెమ, మీరస్ పట్టణాలమధ్య 18 మైళ్ల నిడివిగల రంగంలో త్రివిధ సైన్యం జర్మన్ సరిహద్దును అడ్డంగా చీ సమాయత్తమై వున్నది.

మెజ్జ్‌వద్ద ఇప్పటికిమిగిలివున్న ప్రధాన దుర్గం "ఫోర్టుప్రెజ్‌వేల్" కూడా ఈనాయం త్రం పతనమైంది.

బ్రాడెన్ పట్టణంనుంచి స్విట్జర్లాండుకు పోయే రహదార్లపై జర్మనులు నిన్ననంతా మార్గాలోధాలను ఏర్పాటు చేస్తున్నారని బాస్లీపత్రిక "నేషనల్ జైటుంగ్" వ్రాస్తున్నది.

## పిల్లవాడికి పాషాణం పెట్టిన నేరం

### ద్వీపాంతరవాసశిక్ష

కర్నూలు, నవం 29: పందొకోమటి పల్లమ్మ వయస్సు 62 సంవత్సరాలు వందికొటుకూరు తాలూకా ఆలూరుగ్రామము. ఆమెకూ పెద్దశేషిరెడ్డి అనే ఆతడికి మనస్పర్థలు వచ్చినవి. ఆతరమీద పగతీర్చుకోడానికి ఆతని కొడుకు రామిరెడ్డి అనే 6 సంవత్సరాల పిల్లవాడికి పాషాణం పెట్టి చంపింది. కేసులో మొన్న సెషన్సుజడ్జి ఆర్. శివరామకృష్ణన్ (ఐ. సి. యస్.) గారు తీర్పు చెప్పినారు.

### ప్రాసిక్యూషన్‌వారి కథ

ముద్దాయిది ఆలూరు గ్రామము. ఆమె కుమారుడు రోమయ్యకు మంచాలకట్ట గ్రామం లక్ష్మికిన్నీ పెళ్లి ఏర్పాటు చేసింది. పెండ్లి తిరుపతిలో జరిగింది. పెండ్లికి శేషిరెడ్డిన్నీ హాజరు అయినాడు. తర్వాత నాల్గు నెలలకు గర్భాధానంచేయవలెనుకొంటే నాలుగు వందల రూపాయలు ఇస్తేనే కానీ వీలులేదు అని ముద్దాయి ఆమె కుమారుడూ చెప్పారు. పిల్లదాని తండ్రికి అంత యిచ్చే శక్తిలేదని పెద్ద శేషిరెడ్డి చెప్పి సమాధానం చేయడానికి ప్రయత్నాలు చేశాడు. అప్పటినుంచీ ముద్దాయికి పెద్దశేషిరెడ్డికి స్పర్థలు వచ్చినవి. లక్ష్మి కాపురానికి వచ్చిన తర్వాత అల్లి, కొడుకూ ఆమెను హింసపెడుతూ ఉంటే అది తగని పని అని అనేకసార్లు పెద్దశేషిరెడ్డి వారికి సలహా యిచ్చాడు. ముద్దాయికీ ఆమె కుమారుడికీ శేషిరెడ్డిమీద టబ్బ నచ్చలేదు. పెండ్లికి పూర్వం 100/- రూ బాకీ అయినట్లున్నూ ఆపొత్తం కొట్టివేయలేను అని పట్టుబట్టినాడు. పెద్ద శేషిరెడ్డి వెంటనే ఒక నూరు రూపాయలనోటు ఇచ్చి తనకు కావలెను అని 50 రూపాయలు పుచ్చుకొన్నాడు. కొద్దిరోజులయిన తరువాత రోమయ్య పెద్దశేషిరెడ్డిదగ్గరకుపోయి నూరు రూపాయల నోటు ఇచ్చి తనవద్ద తీసుకొన్న సొమ్ము తిరిగి ఇవ్వమన్నాడు. నోటు తాను ఇచ్చిందికాదు అని పెద్దశేషిరెడ్డి తగాదా పెట్టాడు. అది అతను ఇచ్చిందికాదు అని తలారి నంజప్పవల్ల రుజువుఅయింది. పెద్దశేషిరెడ్డి తాను ఇచ్చినమొత్తం తక్షణం ఇచ్చివేయమని రోమయ్యను తొందరచేశాడు. ఇందువల్ల మన స్పర్థలు పెరిగినవి. రోమయ్య పెండ్లాము కడుపుతో ఉంది. పుట్టింటికి తీసుకొని పోవడానికి తల్లి దుడ్డులు వచ్చారు. ముద్దాయి ఆమె కొమారుడు పంపము అన్నాడు. పెద్దశేషిరెడ్డి సహాయముతో వాండ్లు ఆమెను బలవంతంగా తీసుకొని పోయినారు. తనకుటుంబ వ్యవహారాలకు పెద్ద శేషిరెడ్డి అడ్డము తగులుతున్నాడు అని ఎల్లమ్మ పగపట్టినది. పెద్ద శేషిరెడ్డి కొడుకు రామిరెడ్డి అనే ఆరు ఏండ్ల పిల్లవాణ్ణి పిలిచి పప్పూ పొడి పెడుతాను తినుమని పెట్టినది. అపిల్ వాడు తిన్నాడు డోలూ విరేచనాలూ అయి నందికొటుకూరు ఆస్పత్రికి చేరేలోపలనే చచ్చిపోయినాడు. ఆ పప్పులపొడిలో ఎల్లమ్మ పాషాణము పెట్టినది. ఇది ప్రాసిక్యూషన్ వారికథ.

### ముద్దాయి కథనం

"నేను నిర్దోషిని. నేను రామిరెడ్డి అనే పిల్లవాణ్ణి చంపనేలేదు. బోదలను హింసపెట్టాను అనడం నిజంకాదు. శేషిరెడ్డి 400 లు అప్పుతీసికొనగా ఇవ్వలేదు. అందుకోసం ఈ కేసు పెట్టారు." అని చెప్పింది.

అసెసర్లలో ఇద్దరు ముద్దాయి దోషి అనీ మరి ఇద్దరు నిర్దోషి అనీ అభిప్రాయం ఇచ్చారు.

జడ్జీగారు తీర్పు చెపుతూ "పెద్ద శేషిరెడ్డి తన కుటుంబ వ్యవహారాలలో జోక్యం కలుగచేసుకొంటున్నందుకు కోపం వచ్చి స్త్రీగనుక పగతీర్చుకోడానికి వేరేమార్గం లేక ఇట్లా చేసింది. ముద్దాయి బాలుడికి విషంపెట్టింది అని రుజువు అయింది. అసెసర్లలో ఇద్దరు కులాభిమానంవల్ల న్యాయం మరిచిపోయినారు. ముద్దాయి దోషి. వృద్ధు అయినందువల్ల ద్వీపాంతర వాసశిక్ష వేయడము అయింది" అని చెప్పినారు.

ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటరున్నూ, ముద్దాయితరఫున కే. రామనాథం గారున్నూ వాదించినారు.

---

పెద్ద పలాయనాన్ని ఆకట్టడమే ఇందులోని ఉద్దేశమై వుండవచ్చు.

జర్మనులు ఇప్పటివరకు లినికోకు ఈశాన్యంగా 12½ సెంటిమీటర్ల వ్యాసంగల శిరంగులను ఉపయోగిస్తున్నారట. ఇప్పుడు 15 సెంటిమీటర్ల శిరంగులను కూడా విరివిగా వాడుతున్నారు.

### బార్లెన్ పతనం

అమెరికన్ నవమ సైన్యం బ్రూలిక్ సమీపంలోని బార్లెన్ పట్టణాన్ని వశపరచుకున్నది. ఈపట్టణం రోర్ నదికి ఒకమైలు దూరంగా వుంటుంది.

## పునర్నిర్మాణ సంఘం

### గవర్నరు అధ్యక్షతన సమావేశం

చెన్నపురి, నవంబరు 30: మద్రాసు గవర్నరు సర్ ఆర్థర్ హోప్ గారి అధ్యక్షతన యుద్ధానంతరం పునర్నిర్మాణ సంఘపు సర్వసభ్య సమావేశం ఇవాళ ఉదయం 11 గంటలకు ఫోర్టు సెంట్‌జార్జి అసెంబ్లీ హాలులో జరిగింది. మెంబరూ సర్వీసులను ప్రభుత్వము తీసుకోవటమూ, ప్రయివేటు యజమానులకు ఇవ్వటమూ అనే అంశం గురించి చర్చకు వచ్చింది. సర్కిలుగ్రామ కౌన్సిళ్లగారు స్థానిక సంస్థలకు అప్పజెప్పటం ఆగ్రామదేశాలలో జరుగుతున్న పద్ధతి అనీ, అదే ఇక్కడా అనుసరించతగినదనీ అన్నారు. చాలామంది సభ్యులు స్థానిక సంస్థలకే అప్పజెప్పటం భావ్యమన్నట్లు మాట్లాడక ఈ విషయం పునరాలోచనకు కమిటీవారికి మళ్లీ పంపించారు.

అనంతరం యుద్ధానంతరం తిరిగివచ్చే సైనికులకు బంజరు భూములిచ్చే విషయం చర్చించారు. శ్రీ పి. రామమూర్తిగారు 3 వేల ఎకరాల పెద్ద భూఖండాలను తీసుకొని, యంత్రపరికరాలు, ట్రాక్టర్లు ఎడ్లు వుపయోగించరాదనీ, సైనికులకోసం ఏర్పరచే సహకార సంఘాల్లో మామూలు గ్రామీణులకు గూడా స్థానం ఇవ్వాలన్నారు. పెద్ద ఇన్రిగేషనస్కీములు క్రింద ఈ కాలనీలు వుండటం మేలని బొబ్బిలిరాజుగారన్నారు. ఈ సైనికుల వ్యవసాయం నడపడానికి సహకారపద్ధతి అంత మేలు కాదన్నారు.

సైగా భూమి అతని స్వంతం అంటేగాని అతను వుత్సాహంగా పనిచెయ్యలేడనీ, కావలిస్తే అన్యాక్రాంతం చెయ్యరాదని నిబంధన వుంచవచ్చుననీ, వక్కపొడుగు, భూములకు దగ్గరగా వుంచవలెననీ శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారన్నారు. అధికారులు సహకారోద్యోగంలో ఒకదాన్ని, తెన్నూ అంటూ పోరపోరటంవల్ల సహకారపద్ధతి సైనికులకు అభిలషణీయం కాదన్నారు రా॥ బి॥ శివరాజ్‌గారు స్వవసాయాన్ని పరిశ్రమను ప్రభుత్వం నడపాలనీ గృహపరిశ్రమల ప్రోత్సహించాలనీ అన్నారు. శ్రీ బి. వి. నాథ్‌గారు రష్యాలో వలె బావాల్యంగా యంత్రపరికరాలు స్వవసాయానికి దున్నటానికి ఎంతవరకో వాతావరణంలో ప్రయోజనంగా వుంటాయో జాగ్రత్తగా పరిశీలించాలన్నారు పశ్చిమదేశాల్లో శీతలదేశాలవటంవల్ల, ట్రాక్టరు పెట్టితో యగాదున్నితే తడి ఆరదు. మనదేశంలో తడి ఆరిపోతుంది. అందువల్ల అత ప్రయోజనకారిగాదు. అయితే మనుష్యులు తక్కువ కావలసినంతవరకు అది లాభకారే అయితే కావచ్చునన్నారు. రెవరెండ్ డిసిజాగారు యింత జనభాగల దేశంలో అందరికీ పనివుండాలంటే యంత్రమయం చెయ్యరాదన్నారు. ఇ. కా కొంతచర్చ జరిగాక తిరిగివచ్చిన సైనికులకు చిన్న భూఖండాలిచ్చి సహకార సంఘాలద్వారా స్వవసాయం నడిపించాలన్న దానికి సభవారు అంగీకరించారు. కో ఆపరేటివ్ వక్కపొడుగులు నడపటానికిగూడ సభవారు అంగీకరించారు.

తరువాత పరిశ్రమల ఉపసంఘనివేదికపై చర్చ జరిగింది. అధ్యక్షులు గ్రేస్‌ఫుల్ గారు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీములు థెర్మల్ స్కీములగూర్చి ముచ్చటించారు. హుగ స్కీము, పైకారా, మద్రాస్ స్టేషన్ కలపటం మున్నగునవి ఆలోచిస్తున్నామన్నారు. హుగస్కీము నెటనే పూనుకుంటున్నామన్నారు. వేరు అమీరుద్దీన్‌గారు రాయలసీమవాటముందు ప్రస్తావించాలన్నారు. శ్రీ పి. వి. కృష్ణయ్యగారు కృష్ణా జలాశయ స్కీము తీసుకోవాలన్నారు. విద్యుచ్ఛక్తిస్కీముల అభివృద్ధి గందర్భంలో హోవార్టుగారు సూచించిన స్కీములు సాధ్యమైనత్వరలో అమలు జరుపటానికీ, అంగీకరించారు.

## అచ్చుత రామయ్య అపీలు

మదరాసు, నవంబరు 30: స్వామినాథను ఐ. సి. యస్. కేసులో రెండో ముద్దాయిగా నుంటూ నమ్మకద్రోహం నేరానికి గాను రాజమండ్రి స్పెషలు సెషన్సు జడ్జి కే 18 నెలల శిక్ష విధించబడిన శ్రీ కే. అచ్చుతరామయ్య తరఫున యీ దినం మదరాసు హైకోర్టులోనూ అపీలు దాఖలు చేయబడెను. న్యాయమూర్తులు అపీలును రికార్డులోకి ఏచారణకు గాను తీసుకొనిరి.

## రక్షణ యుణపత్రాలు

### మద్రాసు గవర్నరు ప్రారంభోత్సవం చేస్తారు

చెన్నపురి, నవంబరు 30: మద్రాసు గవర్నరు సర్. ఆర్థర్ హోప్ గారు రేపు సాయంత్రం 5 గంటలకు సర్కారు పాలులలో రక




ఉడ్‌వర్డ్స్ గ్రైప్ వాటర్
బిడ్డలకు వేసవి రాత్రుల
యందు మంచి నిద్ర నిచ్చును

**WOODWARD'S**
**GRIPE WATER**
*keeps baby well*

"పాములో పోరాడు" సత్తగంటే అతిశైన పురోపద్రవ గ్రైపెడావర్. కాబట్టి తమ బిడ్డలకు వేయడం కొరకై పిల్లలు కీడని దాగ గమనించవలెను.

I-WW107-117 TEL W. WOODWARD LTD. LONDON, ENGLAND.



## మద్రాస్ అండ్ సదరన్ మరాటా రైల్వే

బెల్లారిలో 1945 జనవరి 1 నుండి 1945 డిశంబరు 31 వరకు సైకిల్ స్టాండువద్ద రుసుములను వసూలుచేసికొనుటకు టెండర్లు.

బెల్లారిలో 1945 జనవరి 1 మొదలు 1945 డిశంబరు 31 వరకు ఒక సంవత్సరము సైకిల్ స్టాండువద్ద రుసుములను వసూలుచేసికొనుటకు సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి.

ఒక రోజుకుగాని రోజులో భాగమునకుగాని సైకిలు ఒకటింటికి మూడు పైసలు కంటె యెక్కువచార్జీ చేయరూడదు. కంట్రాక్టరు అంతకన్న తక్కువ చార్జీ వసూలుచేసికొనవచ్చును.

టెండరు ఫారములు మరతులు, బెల్లారి స్టేషనుమాష్టరువద్ద నుండి గాని, గుంతకల్ డిస్ట్రిక్ట్ ట్రాన్సుపోర్టేషన్ సూపరింటెండెంటు (ట్రాఫిక్) గారి ఆఫీసువద్ద నుండి గాని పొందవచ్చును.

టెండర్లమీద "బెల్లారివద్ద సైకిల్ స్టాండుకు టెండర్లు" అని వ్రాసి, గుంతకల్, డివిజనల్ గారికి, 1944 డిశంబరు 16 వ తేదీ శనివారము మధ్యాహ్నము 12 గంటలకు మించకుండా చేరునట్లు పంపుకొనవలెను. 1944 డిశంబరు 16 వ తేదీ మధ్యాహ్నము 12 గంటలకు దాటినతరువాత చేరిన టెండర్లు అంగీకరింపబడవు.



## గనోక్వెల్

అన్నిసెగలను అద్భుతముగ లక్ష్యించును. అన్ని మందుల షాపులలో దొరకును. -ఈశ్వర ఫార్మసీ, మద్రాసు.



Diamond Ready Dyer Dyes fast and shining in Pink, Green, Red, Violet, Yellow, Blue, Lavender, Chocolate, Khaki, Salmon, Black colours. Any 11 cakes by V. P. of Rs. 2/- only.
DIAMOND SOAP CO., Kalyan (G. I. P. Rly.)



## నోటిఫికేషన్

సప్లయి డిపార్టుమెంటు, యిండియా గవర్నమెంటుయొక్క లీజు యనల్ ఆనరరీ సిమెంటు అడ్వయిజరుగారు, అప్పుడప్పుడు దఫాలవారీగా సంతకముచేసి, జారీచేసిన అధికారపత్రముల జాబితా ఒకటి స్టాక్టిస్టులవద్ద దొరకును. సిమెంటు వాడుకదారులు, సదరు లిస్టులో తమకు సరిగా మంజూరు అయిన సిమెంటు మొత్తమును గృహపరుచుకొని సదరు మొత్తము డెలివరీ తీసికొన్న పిదప, సంతకముచేసి ఒక రశీదును యివ్వవలసినదిగా కోరబడుచున్నారు. మొత్తం అక్షరాలలో వుండవలెను.

సిమెంటు మార్కెటింగు కంపెనీ ఆఫ్ యిండియా లిమిటెడ్.
199, హాండ్‌రోడు, మదరాసు.






"అమ్మా! అమ్మ!! డాంట్లో ఒక బ్రిటానియా బిస్కటు వుంటే యివ్వవే అమ్మా! ఒక్కటే ఒకటి! నాకు బాగుంటుందే. యివ్వవుటే అమ్మా!"

ఇవ్వకి ముందుగా అవశ్యకమైనవి.

బ్రిటానియా బిస్కటులు


## నాట్యకళా ప్రపూర్ణుడికి గుంటూరు సన్మానాలు

### ప్రదర్శనయోగ్యం అయిన నాటకానికి బహుమానం

గుంటూరు, నవంబరు 26: కళాశాలలు, విద్యాలయాలు, విజ్ఞానాభివృద్ధికై ఎంత అవసరమో అంతకన్నా నాటకశాలలు ముఖ్యావసరం. నాటకములద్వారా నిరక్షరాస్యులలో సయితం ఉద్రేకము కల్గి రాష్ట్రాభిమానం ఇనుమడింపచేసి సత్వర ఆంధ్రరాష్ట్రసిద్ధికూడా కల్గుతుంది." అంటూ నాట్యకళాప్రపూర్ణుడి రాఘవ నిన్నసాయంత్రము పురపాలక సంఘమువారు సమర్పించిన స్వాగతపత్రానికి బదులు చెప్పుచు అన్నారు.

పురపాలక సంఘాధ్యక్షులు గ్రామములో లేనందువల్ల ఉపాధ్యక్షులు శ్రీ పాకలపాటి వెంకటప్పయ్యపంతులుగారు సభాధ్యక్షత వహించారు. పురపాలక సంఘము తరపున శ్రీ టి. రాఘవగారికి సన్మాన పత్రము సమర్పించారు. స్వాగతపత్రము సమర్పించినప్పుడు ఆంధ్రమహాసభ సంయుక్తకార్యదర్శి శ్రీ బి. వి. పున్నయ్యశాస్త్రిగారు ఉపన్యసించినారు.

శ్రీ రాఘవగారు స్వాగతపత్రానికి బదులుగా జవాబు చెప్పుచు, రాజకీయపత్రికలు, వైజ్ఞానిక పత్రికలు, వివిధ ప్రముఖులు సన్మానములు చేస్తున్న పురపాలకసంఘము నేడు తమ్ము సన్మానం చేయటం, ఆంధ్ర నాటక కళామతల్లికి గొప్ప సుదినం అన్నారు.

నాటకకళనుగురించి ప్రస్తావిస్తూ జీవిత పరమార్థమే కళ—వేదాంతమే జీవితానికి కళాత్మకత్వమని విజ్ఞాన వృద్ధికి, స్వరాష్ట్రసంపాదనకు స్వరాజ్య సంపాదనకుగల నాటకకళాప్రాధాన్యతను విపులీకరించారు.

'లోకబాంధవ' కళను ప్రదర్శిస్తున్న సినిమాలను నాశనంచేసి, నాటకకళను పోషించాలని, అందుకుగాను పురపాలక సంఘము, ఒక నాటకశాలను నిర్మించి అది కేవలం నాటక ప్రదర్శనములకే ఇవ్వవలెనని కోరారు. తదనంతరము పురపాలక సంఘసభ్యులు శ్రీయుత కేతపల్లి భాస్కరరావుగారు ప్రసంగిస్తు శ్రీ రాఘవగారు సూచించినట్లు నాటకశాల నిర్మాణానికి పురపాలక సంఘము తోడ్పడుతుందని తాముకూడా కొంతవరకు శ్రమిస్తామని చెప్పి, శ్రీ రాఘవగారికి వందనములర్పించారు.

గుంటూరు, నవంబరు 25: నిన్న సాయంకాలము 6-30 గం. గుంటూరులో నున్న అన్నికళాశాలల తరపున ఆంధ్ర విశ్వవిద్యాలయ ఆవరణములో నాట్యకళాప్రపూర్ణ రాఘవగారికి స్వాగతపత్రము సమర్పించారు. శ్రీకూర్మా వేణుగోపాలస్వామి (రిటైర్డు) అధ్యక్షత వహించారు. లేడీ హోప్ కళాశాల విద్యార్థినులు మధుర గీతములు పాడారు.

శ్రీ రాఘవాచార్యులు గారు విద్యార్థులకు సలహా అనే విషయమున ప్రసంగిస్తూ విద్యార్థులు, నాయకులు కావటానికై ప్రయత్నించాలని చెప్పారు.

వాస్తవిక కళాభివృద్ధికి విద్యార్థులు దోహదం యివ్వాలని కోరారు. బహిరంగ ప్రదేశములో నాటకరంగాన్ని ఆంధ్రవిశ్వవిద్యాలయములో చూడటం ఇదే ప్రథమని, విదేశాలలోకూడా ఇట్టి నాటకశాలవల్ల ప్రచారం జరుగుచున్నదనీ, ఇక్కడనే నాట్యకళాభివృద్ధి పెంపొందవలెనని చెప్పారు. తాము 'విశ్వామిత్ర,' 'విద్యారణ్య,' 'అర్జున,' అను నాటకములను వ్రాయుచవలెనని తలంచినామని చెప్పారు. యుద్ధానంతరపు నిర్మాణ సందర్భములో ప్రవేశపెట్టనున్న సాంఘికవిద్యాధ్యయనము కూడా కళాపరిపోషణకు యివ్వలేదనీయు, కళాసంపత్తి లేకపోతే విద్యావిజ్ఞానమే వుండదని స్పష్టీకరిస్తూ ఉపన్యాసమును ముగించారు.

శ్రీ కే. వి. గోపాలస్వామి ప్రసంగిస్తు ప్రదర్శనయోగ్యమైన నాటకం లేనందుకు ఇంతవరకు లేకపోవటం దురదృష్టమని ప్రదర్శనయోగ్యమైన నాటకము రచించినవారు 1116 లు బహుమతి నిస్తామని ప్రకటించారు.

తదనంతరము హిందూ కళాశాల ఉపన్యాసకులు శ్రీ మాచిరాజు రామారావు ఉపన్యసిస్తూ నాలుగు కళాశాలలుండి, యితరసంస్థలు లేనందువల్ల ప్రస్తుతం ఆంధ్రరాష్ట్రంలో కేంద్రగుంటూరు ప్రధాన వైజ్ఞానిక కేంద్రమైనదని, శ్రీ రాఘవగారు తన నాట్యకళోద్ధరణ ఇక్కడ ప్రారంభించాలని చెప్పారు.

### గుంటూరు న్యాయవాదిసంఘపు సన్మానము

నిన్న సాయంకాలము 4-30 ఘంటలకు గుంటూరు పురపాలకసంఘ న్యాయవాది సంఘమువారు శ్రీ రాఘవాచారి గౌరవార్థము 1 తేనేటివిందు యేర్పాటుచేశారు. న్యాయవాది సంఘాధ్యక్షుడు శ్రీయుత కలపర్రంటి నరసింగరావుగారు శ్రీ రాఘవగారికి స్వాగతమిచ్చారు. ప్రిన్సిపల్, జిల్లా మునసబ్, శ్రీ బి. సి. హెచ్. నారాయణమూర్తిగార్లు, శ్రీ రాఘవగారు ఆంధ్ర నాటకకళను రంగమును గురించి గొప్పగా అభివృద్ధిచేసింది ప్రశంసించుచు మాట్లాడారు.

## హైదరాబాద్ విద్యాసభ

### ప్రాథమికవిద్య నిర్బంధం చేయవలెను

హైదరాబాద్, నవంబరు 28. హైదరాబాద్ విద్యాసభ (స్కూలు) లక్ష్యాలు గావుగారు అధ్యక్షతవహించారు. ఆయన ఉపన్యాసము ముఖ్యాంశాలు.

"హైదరాబాద్ రాష్ట్రము అంతటా ప్రాథమిక విద్య నిర్బంధముచేయవలెను. సంస్థానపు పాఠశాలలలో ఉర్దూలో చదువు చెప్పవలెనని నిర్ణయించినందున ఉర్దూ మాతృభాష అయిన విద్యార్థులకు లాభదాయకమే అయినది. అయితే ఇతర మాతృభాషలవారికి అది దెబ్బ అయింది. ఉర్దూ కాకుండా తక్కిన మాతృభాషాపాఠశాలలో చదువు చెప్పే పాఠశాలలలో విద్యాభివృద్ధి మందగించింది. ఉర్దూ మాతృభాష కానివారు అందరకు న్యాయ ఇబ్బందే అయింది.

విద్యార్థులు రాజకీయాలలో పాల్గొనరూడదని అనే సలహా ఇస్తున్నాను."

ఫుహారీ ధర ఆరంభించిన రాజా నరేంద్ర జగన్నాథప్రసాదుగారు నిజాం ప్రభుత్వమువారు యుద్ధానంతర కార్యక్రమములో విద్యా విధానానికి ప్రాముఖ్యము ఇవ్వవలెను అని చెప్పారు.

డాక్టరు జయకరు సర్ యస్. రాధాకృష్ణన్ మొదలైన విద్వాంసులు సభ జయప్రదముగా జరగవలెనని శుభసందేశములు పంపించారు.

### బరిస్సారాష్ట్ర ఆంధ్రమహాసభ

కటకం, నవంబరు 26: బరిస్సారాష్ట్ర ఆంధ్రమహాసభ కార్యవర్గ సమావేశము 26-11-44 వ తేదీన శ్రీ సి. వామనమూర్తి బి. ఏ. గారి అధ్యక్షతను జరిగింది.

బరిస్సా డామిసైలు కమిటీ తీర్మానములను ఖండిస్తూ, రాష్ట్రస్థాపనకు పూర్వమునుండీ వాసము చేయుచున్న ఆంధ్రులను స్థిరవాసులుగనే పరిగణించాలని, ఇండియను సెటిల్డ్ లైజేసను ఏక్టు ప్రకారం 5 సం॥నివాసంగల ఆంధ్రులకు డామిసైలు సర్టిఫికేటు ఇవ్వాలని తీర్మానించడమైనది.

ఆంధ్ర నిధిని స్థాపించుటకునూ, కటకములో కోపరేటివ్ సంస్థలు ఆంధ్రులకు స్థాపించుటకునూ, బరిస్సా గవర్నరుగారికి బరంపురములో ఆహ్వానపత్రిక సమర్పించుటకునూ తీర్మానించడమైనది.

### వ్యవసాయశాఖవారు

తిరుత్తని, నవంబరు 26: తిరుత్తని తాలూకా అగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేటరు గారను శ్రీయుతులు కె. ఎల్. రామకృష్ణరావుగారు, రైతులలో మంచిప్రచార ప్రబోధములను గల్పించి, వడ్డీలేని ఋణములు నిప్పించి వేరుశనగపిండి మున్నగు ఎరువులను సప్లయిచేయించి అధిక పంటల విస్తరణమునకు దోహదమును గల్పించారి

తిరుత్తని తాలూకాలోనుండి తిరుపతి, చిత్తూరు మున్నగు రేమనింగ ప్రదేశములకేగక, ఈగోడ్డు, రామ్నాడు మున్నగు తాలూకులకు బియ్యము కరువిగా ఎగుమతి అయినవి.

### కట్టెల కరువు

కట్టెల డిపోలలో నానాజాతి పచ్చి కట్టెలు నిర్ణీతమగు ధరలు లేక వారి వారి చిత్తానుసారము విపరీతమగు ధరలకు అమ్మివేయుచున్నారు. ఈ వ్యాపారస్థులకు కట్టుబాటుకు అధికారులెట్టి చర్యలు గైకొనుట లేదు. (స్వ. వి)

### తెనాలి

నవంబరు 27: తెనాలిలో మూలపాడు గ్రామవాస్తవ్యులు కైలేపల్లి వెంకటస్వామి కిరాణాదుకాణ అంకమ్మకును, రేపల్లి తాలూకా పోటుమెరకగ్రామ కాపురస్తులు నిజాంపట్నం రామస్వామి కూతురు అదిలేమమ్మకును పుష్పవివాహము శ్రీ గుడిపల్లి వెంకటప్పశాస్త్రిగారి వశిష్ఠత్వమున జరుపబడెను. పురప్రముఖులు పలువురు వధూవరుల నాశీర్వదించిరి.

### పంగులు

నవంబరు 27: నిన్నటి రోజు శ్రీ చుక్కపాటి సుబ్రహ్మణ్యశాస్త్రిగారి భవనమందు వివాహసందర్భమున, రాజమండ్రి 'శర్మాట్రూపు' వారిచే భరత నాట్యము అద్భుతముగా చేయబడెను.

### మద్రాసులో మోటారు కొంగతనం

రాయపేట హైరోడ్డులో రాజగోపాల్ మోటార్ వర్క్సు కొత్తదిన ఒక ఆస్టిన్ కారును 28 రాత్రి ఎవరో దొంగిలించారు

---

శ్రీ రాఘవగారు ఈ సన్మానమునకు వందనములు తెల్పారు న్యాయవాదులలో ఐకమత్యమున్న, ప్రభుత్వమును కూడా కదలించవచ్చునని చెప్పారు. న్యాయవాదులలోనున్న పెద్దలు, యువకులుగానున్న నాకు సహాయము చేయాలని కోరారు.

కృతజ్ఞతాపూర్వకముగా చెప్పుచు అన్నిపాత్రలు చక్కగా నటించువారే నటులే యనీయు, అందరే సర్వకళామయుడైన ఈశ్వరుని స్వరూపమును పొందగలరనియు చెప్పారు.

నిన్న రాత్రి 8-30 ఘంటలకు "రాయలసీమ విద్యార్థి వసతి గృహమువారు" శ్రీ రాఘవగారికి బిరుదు యేర్పాటుచేశారు.





ధరల తగ్గింపు
ట్రేడ్ మార్కు 'THIAZAMIDE' బ్రాండ్
'తయాజమైడ్'
'ఎం అండ్ బి 760'

1945 సంవత్సరము జనవరి 1 నుండి అమలులోనికి వచ్చునట్లుగా, 'THIAZAMIDE' తయాజమైడ్ 'ఎం అండ్ బి 760' ఖరీదు దిగువ తెలిపిన విధముగా తగ్గింపబడును.

| | 1944 ధర | 1945 ధర |
|---|---|---|
| 25 బిళ్లల డబ్బాయినకు | రు. 5—12—0 | రు. 5—0—0 |
| 100 ,, | రు. 21—12—0 | రు. 19—0—0 |

అన్నిరకాల ప్యాకింగులు ఖరీదుగూడ తగ్గింపబడినవి—వివరములు కోరినవారికి పంపబడును.

మే అండ్ బేకర్ (ఇండియా) లిమిటెడ్
బొంబాయి — — కలకత్తా





## వివేకముగల తలిదండ్రులు

వివేకముగల తలిదండ్రులు తమ కుమారుణ్ణి ఐ. ఎ. ఎఫ్ లో కమిషన్డు ఆఫీసరు పైలటుగా పనిచేయుటకు అనుమతిస్తారు. ఈ యుద్ధం ముగిసినతరువాత పౌరజన విమానయానమున పుష్కలముగా ధనము లభించు అనేకవిధములగు ఉద్యోగములు పొందుటకు పూర్తిగా తర్ఫీదుతయిన ఐ.ఎ. ఎఫ్. పైలటుకు అవకాశములు కలవని వివేకము గల తలిదండ్రులకు తెలియును. అందువల్ల తన జీవితమును కాపాడుటకు తోడ్పడి భవిష్యజ్జీవితరంగమునకు సమర్థుడై యుండదలచిన తమ కుమారునకు వివేకము గల తలిదండ్రులు దీనిని ప్రోత్సాహ మొసంగెదరు.

**అర్హతలు:** సాధారణముగా హెచ్చు ప్రమాణముగల విద్యనేర్చి యుండవలెను. గ్రంథస్థమైన యింగ్లీషు, సాధారణంగా మాట్లాడుకొనే యింగ్లీషు యొక్క భాషాజ్ఞానము బాగుగా తెలిసి యుండుట ముఖ్యావసరమై యున్నది. వయస్సు 17½ మొదలు 28 సం॥ల లోపు. యుద్ధసమయమున విమానములో పనిచేయునప్పుడు శ్రమకోర్చి వుండవలెను కావున అభ్యర్థులు మంచి శరీర దార్ఢ్యత కలిగియుండవలెను. దృష్టి వర్ణదృష్టి ప్రమాణముగా వుండవలెను. సులోచనములు పెట్టుకొనగూడదు. గుండె, ఊపిరితిత్తులు, మామూలు దేహారోగ్యము, బాగా వుండవలెను కనీసము ఎత్తు 64 అంగుళములు.

**జీతము:**—సెలెక్టుచేసికొనబడిన అభ్యర్థులు ఆఫీసరు కాడెట్సుగా తీసికొనబడుదురు. రోజుకు రు. 5=4 లున్నూ వివాహితులైనచో నెలకు రు 55/-లున్నూ యివ్వబడును. విమానమునడపుటలో మెలిమెంటరీ ట్రెయినింగు జయప్రదముగా పూర్తిచేసినవారు నెలకు రు 405/-ల జీతము మీద కమీషన్డు ఆక్టింగు పైలట్ ఆఫీసరుగా నియమింపబడుదురు. ఈ హోదాలో వారు ఆరు నెలలు ప్రొబేషనరీగా వుండి నెలకు రు 490/-ల జీతము మీద పైలట్ ఆఫీసరుగా నియమింపబడెదరు. ఆరునెలలు తృప్తికరముగా పైలట్ ఆఫీసరు హోదాలో పనిచేసినతరువాత, నెలకు రు 530/-ల జీతముమీద ఫ్లయింగ్ ఆఫీసరుగా నియమింపబడుదురు. వివాహితులకు హెచ్చు జీతము యివ్వబడును.

ఐ. ఎ. ఎఫ్. లో చేరి విమానమునందు పనిచేయుడు

Fly with the I.A.F.

మీదేటగల డిస్ట్రిక్టు మేజస్ట్రీటు. పోలీస్ కమీషనరు, రిక్రూటింగు ఆఫీసునుండి దరఖాస్తు ఫారము (I.A.F.Z. 2290) తెప్పించుకొని మీ సమీపమున గల ప్రావిన్షియల్ సెలెక్షన్‌బోర్డు సెక్రటరీగారికి పంపుడు.

మద్రాసు: సెక్రటరీ, ప్రావిన్షియల్ బోర్డు, సెనేట్ హౌస్, సేపాక్, ట్రిప్లికేన్, మద్రాసు.
ఐ. ఏ. ఎఫ్. జి. డి. ఆఫీసర్. రిక్రూటింగు టూరింగ్ పార్టీ
C/o టి. టి. ఆర్. ఓ. పుదుపేటరైస్సు. మౌంట్‌రోడ్ పోస్టాఫీసు. మద్రాసు.
చేర
ఐ. ఏ. ఎఫ్. జి. డి. ఆఫీసర్ రిక్రూటింగు టూరింగు పార్టీ
C/o టి. ఆర్. ఓ. పుణ్యాకోట్. బెంగుళూరు.

# వారక్కడ ఉన్నారు

## గాయపడ్డవారు క్షేమంగా వచ్చారు

కెన్నీనో యుద్ధంలో కెప్టెన్ బ్లాక్ సోనిక్‌కు, గాయపడిన సైనికులను మోసుకు వచ్చే అతడి ఇండియన్, ఆఫ్రికా సైనికులకు ఇటీవలనుంచి దుస్సాధ్యమైన దీర్ఘ కింద మన గాయపడిన సైనికులను సురక్షితంగా తీసుకురావాలి. వీరు రాలేని ఒకే ఒక వర్గ చాలా ఏటవాలుగా వున్న కొండ మార్గం. కెప్టన్ సోనిక్ సాహసం చెయ్యాలనుకున్నాడు. గాయపడ్డవారు స్ట్రెచర్లకు కట్టబడ్డారు. ఒకచోట కొండ మార్గం మరీ ఏటవాలుగా వుంది. ఇక్కడ నుంచి గాయపడినవారిని తీసుకువెళ్లాలి. ఇద్దరు సైనికులు మొదట కిందికిదిగారు. వీరితో సమానంగా స్ట్రెచరును కూడా దూకించారు ఇద్దరు స్ట్రెచరును పట్టుకొని దూకుతూవుంటే మూడవ సైనికుడు దానిని కిందికుంచి పట్టుకొనివుంటూవుండడం.

ఈవిధంగా కష్టభూయిష్టమైన పరిస్థితిలో పోలాయింది గాయపడిన సైనికులు కొండ్రగ తలలో సురక్షితంగా తీసుకురాబడ్డారు. కెప్టన్ సోనిక్ ఇల్లా అన్నాడు: "ఈ భారత సైనికులను నేను ప్రశంసించితీరాలి వీరు అద్భుతంగా పనిచేశారు."

భారత సైనికులకు దుర్భర పరిస్థితులు యెదురొక్కనే విధం ఇది. వారిలో చేరండి. అది యెల్లాగో మీస్థానం కలిగ్రూటింగు ఆఫీసు చెబుతుంది. 19


మద్రాసు రేసులు

వింటర్ మీటింగు

2-12-44 శనివారం

నైజాము కప్

9-12-44 శనివారము



అమ్మకము

రట్టన్ ప్రాట్ స్టీం యింజన్ 12 యస్. హెచ్. పి (45 బి హెచ్. పి) కంగల కిలెండర్, కాలయువారు విరాము లకై, క్రిస్తుంతి అండ్ సన్స్ గంతకర్లు వారికి వ్రాసేది.



హోమోపతి పరీక్షలు

మా కాలేజీలో మనుష్య జంతువైద్యములు, సేర్పబడును. ప్రైవేటుగా చదివి పరీక్షకు కట్టవచ్చును. పూర్తి వివరములకు 4 అణాలు తపాలాచీటి పంపుడు.

హోమోపతి మెడికల్ కాలేజి,
కింతాడకోటపాడు పోస్టు,
చోడవరం S. O. విశాఖపట్నం జిల్లా.



FREE
CALENDAR 1945

With illustrated catalogue of Imperial New Gold and its ornaments is given away absolutely FREE. A sample set comprising of 4 pairs Bangles, 1 pair Ear ring, 1 locket and 2 finger ring is also offered to interested persons who apply before the concession is withdrawn.

IMPERIAL COMMERCIAL CO.,
Jullundur City.

10 (2-56)



కురుపులు, మొటిమలు, వ్రణాలకు అమోఘమయిన యీ ద్రవౌషధాన్ని వాడి చూడండి.

మీ కెమిస్టులవద్దను బజారులోను దొరుకును.

D.D.D. PRESCRIPTION
డి. డి. డి. ప్రిస్క్రిప్షన్







Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No 7 Tambu Chetty Street, G. T, Madras.

# వాణిజ్యపరుల నీతి ఏమి?

## జోషి ఆల్వాప్రసంగం

చెన్నపురి, నవంబరు 3: "వ్యాపారికి, వాణిజ్యవేత్తలకు ఎలా నీతి వాణిజ్యవ్యాపారులనే వుంటుంది. భారతదేశపు వాణిజ్యవేత్తలకన్నా సున్నా. అంగుళాల ఈ దాస్యశాలను తెలిపితేనే తప్ప మనకు నిరంతర అశాంతి వుండదని వాణిజ్యపరులంతా తెలుసుకోవాలి" అని పోరం సంపాదకులు జోషి ఆల్వాగారు నిన్న సాయంత్రం జె. ఎం. సి. ఎ. వాణిజ్యకళాశాలలో "వాణిజ్యపరులారా! మీ నీతి ఏమిటి" అనే విషయాన్ని గూర్చి మాట్లాడుతూ చెప్పారు. కాలేజీ ప్రిన్సిపాల్ కసాడి యాగారు అధ్యక్షత వహించారు.

శ్రీ ఆల్వాగారు ఇల్లా చెప్పారు: "పరాధీన దేశాలలో పరాయి వ్యాపారుల మాటే పాడియై వెల్లుకుంది. వారి ఆటలే యథేచ్ఛగా సాగుతూ వుంటాయి. ఈ ఆట కట్టించాలంటే వాణిజ్య వ్యాపారాల్లో నిమగ్నులైన మీరంతా ఒక్క మాటమీద నిలబడి మన దాస్యం పోతేనే గాని మనదారిద్ర్యం పోదని తెలుసుకొని అందరు చిన్నా, పెద్దా అంతా కలిసి కృషి చెయ్యాలి. ఏకోటిందరు వర్తకులు వ్యాపారులలో నిజంగా పేర్కొనగలిగినవారు అని దేశభాగ్యమెల్లా అవుతుంది? వేనకు కేలమంది హూలో - లక్ష్మణా అని అన్నం నీళ్లూ లేక ఏడవటంలేదూ? మన స్ట్రీట్లు సల్వలు ఏం చేసుకోవటానికి మనకు హక్కు లేదు. మనకు ఇవ్వవలసిన బాకీలు నన్ను చుట్టవచ్చు. అందుకు విధ్యుక్తధర్మాలను నిర్వర్తించాలి.

అధ్యక్షులు ఇప్పుడు ఇచ్చే హెచ్చు జీతాలు ఒత్తాలు చూసి యెవ్వరూ మురియనక్కరలేదనీ మనజీవిత ప్రమాణం యథాతథంగానే వుండాలనీ, దేశంలో జాతీయ ప్రభుత్వం వచ్చి న్యాయంగా దేశభక్తి పదం పంచిపెడితేనేగాని దేశానికి మోక్షం లేదనీ చెప్పారు.

## మదరాసు ఫిలింసెన్సారులబోర్డు

మద్రాసు, నవంబరు 29: డిశెంబరు 8వ తేదినుండి ఒక సంవత్సరం కాలం పనిచేయ ఈ క్రిందివారు మద్రాసు ఫిలింసెన్సారుబోర్డు సభ్యులుగ నియమింపబడిరి. (1) మద్రాసుపోలీసు కమిషనరు (2) స్టేషను స్టాప్ ఆఫీసరు (3) యుద్ధప్రచారశాఖ డైరెక్టరు (4) డబ్లు ఫెన్ (5) అస్కారు అలి (6) యస్. వి. విజయరాఘవాచారి (7) పి బాలసుబ్రహ్మణ్యం (8) జి జానకిరామశెట్టి (9) యస్. వి ఎ అన్నామలైశెట్టి (10) శివరాజ్‌పతి (11) డి. కృష్ణమూర్తి పతి (12) టి. జి. సింగారవేలు (13) జి బాపయ్యచౌదరి (14) మురివిల్లా జేకబ్ (15) కె. యస్. రంగారావు (16) మహమ్మదు అలి పతి (17) హెచ్. యం. జగన్నాథ్ (18) సి. కె. పరిగర్లు

## యుద్ధనిధి వసూళ్లు

బొంబాయి ఫ్రీప్రెస్ జర్నల్ ఇలా వ్రాస్తున్నది:

నమ్మదగిన విశేషం నుంచి వచ్చినవార్తగా హిందూస్థాన్ టైమ్సు ఈ క్రింది వార్తను ప్రచురించింది. "యుద్ధఋణ పత్రాలద్వారా రూ 10 కోట్లు సంయుక్త రాష్ట్రాలు పోగుచెయ్యాలని గవర్నరు శాసించాడు. ఆ విధంగా కలెక్టర్లకు హుకుములు కలెక్టర్లు తహసీల్దార్లకు తహసీల్దార్లు కరణాలకు అంచెలంచెలుగా వుత్తర్వులు గుప్పించారు. ప్రతిరైతుకుంటీవారు పెద్దవారుగానీ చిన్నవారుగానీ వాడి శక్తిలో 100 కి 25 రూపాయలు ఇందుకు వసూలుచెయ్యాలన్నారు. కరణాలు ఈ ఋణపత్రాలు కొనిపించటానికి రైతులు నానా విధమైన బెదరింపులు ఉపయోగిస్తున్నారు. నిన్న పక్కవూరునుంచి ఒకరైతువచ్చి కరణం తన్నాడని మొరపెట్టాడు. దానికి కారణం వారు ముడుపుచెల్లించుకోలేక పోవటమేనట. నెత్తిమీద కొట్టాడట. చెవిపైన గాయమైంది. అపుడు నేను కరణాన్ని పిలిచి ఆ డబ్బా పట్టిద్దామని "బెదిరించకపోతే నిధివసూళ్లెల్లా సాగుతాయని" అన్నాడు. కాశీలో ఋణపత్రాలు కొనలేదని మిషను దుకాణాల్లో వస్తువులు లాక్కుపోవటంవల్ల అనేక దుకాణాలు మూసివెయ్యవలసి వచ్చిందని కళ్లారా కన్నీరు విన్నాను. ప్రజలు వరదలతోనూ వ్యాధులతోనూ బాధలు పడుతూంటే ఋణపత్రాలు కొనవలసిందని బీహారుప్రభుత్వం ఒక సంరంభం లేవదీసింది. ఇప్పుడు సంయుక్తరాష్ట్రాల వంతైంది. అధికారుల అత్యాచారాల నెన్నిటినో న్యాయాధికారులు మందలించారు. అయినా వారు పాఠం నేర్చుకోలేకపోయారు. రాష్ట్రీయ స్వాతంత్ర్యం ఎంతవున్నా యుద్ధనిధి ఋణపత్రాల సందర్భంలో వుత్సాహానికి లోనై కళ్లు పట్టండని గవర్నర్లకు కేంద్రప్రభుత్వం తాఖీదు చెయ్యాలి. దేశంలోని భారతీయుల క్షేమానికై అంతగా ప్రాకులాడుతున్న ప్రభుత్వపక్షాలు దేశంలోని తమ దేశస్థుల క్షేమం ముందు చూడడం సబబు.

# అమెరికనుల అపోహలు

## బ్రిటనుకు సామ్రాజ్యం వల్ల దమ్డిలాభంలేదు

చికాగో, నవంబరు 28: బ్రిటిషుసామ్రాజ్యం డబ్బుచేసికొనే యంత్రంకాదు. అని లార్డు హాలిఫాక్సు ఈ రాత్రి ఒక్కడ ఇన్వెస్టుమెంటు బాంకర్ల వార్షికసభలో చెప్పాడు. కేవల పరుబ్బం అసలుగానడుస్తున్న మహాయంత్రం బ్రిటిషుసామ్రాజ్యమని అమెరికనులంటున్నారు. పరపీడవల్లనే బ్రిటను బతుకుతూంది. బ్రిటను న్యాయంగా ముట్టుకోరాని ధనం బ్రిటనులోకి తెచ్చుకొనే నిమిత్తమే బ్రిటను బతుకనికూడాఅంటున్నారు. బ్రిటిషు కామన్వెల్తు నుంచేగాని సామ్రాజ్యంనుంచేగానిఏ భాగం నుంచికూడా బ్రిటిషు రాజ్యకోశానికి శతాంశం లాభమైనా జమపడదు. ఏనాటికీ అదే ధోరణిలో అనుకుంటున్నారు అని హాలిఫాక్స్ చెప్పాడు.

ఆర్థిక ప్రశ్నలను గురించి ఇలా తెలిపాడు: అరువుగ్రహులు సాయంవల్ల ఏనుగుతులు బాదరబందీ లేకుండా యుద్ధం చేశాం, యుద్ధం పూర్తికాగానే మళ్ళీ ఎనుగుతులు వెంటనే పుంజుకోవటం చాలా అవసరమౌతుంది.

### ఆర్థిక సంబంధాలు

న్యూయార్కు, నవంబరు 28: చికాగోలో ఈరాత్రి లార్డు హాలిఫాక్స్ చెప్పిన ఉపన్యాసంలో ఇంగ్లీషు, అమెరికన ఆర్థిక సంబంధాలనుగూర్చి ముఖ్యంగా తదితరినా డనుకుంటున్నారు.

## రెండింతలు ఉత్పత్తి

### ఏర్పాట్లుచేయమని విశ్వేశ్వరయ్యగారి సూచన

కలకత్తా, నవంబర్ 28: దేశంలో వ్యవసాయంవలన పరిశ్రమలవలన వచ్చే ఫలసాయాన్ని రెండింతలు చేయవలెననీ, ఇందుకు అయిదేళ్లలో పూర్తి అయేపద్ధతి అనుసరించవలెననీ సర్ యం. విశ్వేశ్వరయ్యగారు సూచించారు ఇక్కడ నేడు అ. భా. మాన్యు ఫాక్చరర్స్ ఆర్గనైజేషన్ కేంద్రసమితి సమావేశానికి అధ్యక్షత వహిస్తూ విశ్వేశ్వరయ్యగారు ఇలా చెప్పారు: ఇందునిమిత్తం ప్రభుత్వంవారు సాలుసరి 8 కోట్ల రూపాయలు ఇవ్వాలి. యుద్ధం అయాక ఐపోగానే భారీ పరిశ్రమలు 12 ఐనా పెట్టే ఏర్పాట్లు చేయాలి. ఆ దేశమయంలో వ్యవసాయాభివృద్ధికి కూడా ఏర్పాట్లుచేసి అవసరమైన ధనం ఇవ్వాలి.

# మదరాసు రేడియో

డిసెంబరు 2 శనివారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; సా॥ 7-15 టి. పెరుమాళ్‌నాయుడు. మ॥2-10 సా॥ 5-30 టి. కే. యశోదాదేవి. మ॥ 2-30 ఆర్. ఆర్. మూర్తి. రా॥ 8-0 పొక్కా త్రిరామమూర్తి.

మదరాసు 2. (60 98 మీటర్లు)ఉ॥ 7.40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 6-50 గీతాలు. 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

## తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 యస్. రామసుబ్బయ్యరు (ఫిడేలు) సా॥ 6-0 యం. యస్. నటరాజ భాగవతర్ రా॥ 8-0 మదరాసులో వలె. రా॥ 10-0 రికార్డులు.

# మదరాసు ధరలు

మదరాసు, నవంబరు 30:

వేరుశెనగ: (531 పౌ॥ రా॥ 1 కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్‌పప్పు రిలాయీసు వెం 63-0-0 63-8-0 వేరుశెనగ మూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1 కి తెక్కురకం ప్రాంతాలేదు ఎక్సుపెల్లర్ పేల్ టాక్సులో వహా 162-0-0 పెంకాయ మూనె 38 పౌను గల డబ్బా 1 కి 20-4-9 కొబ్బరికాయలు (సిలోనురకం) 1100 కి 130-0-0. 150-0-0: తెంగోరకం కొరడాచేరి 95-0-0; 105-0-0: ఆముదము (మిల్ రిలెవరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగంది 11 వరకం 170-0-0

చక్కెర: కాన్పూరు 51-0-9 52-0-9 బంగారు, వెండి: నవరసు 1 కి (దిల్లరధర) 45-12-0 పెల్లాలంగారు తులం 65-4-0. కిమువెండి తులము 100 కి (రెడి) 124-8-0 తులం వెండి 1 కి 1-4-6.

పేల్‌టాక్సు. ప్రత్యేకం

## లండన్ వేరుశనగ మార్కెటు

లండన్, నవంబరు 29:—

| | నిన్నటిధర | నేటి ధర |
|---|---|---|
| వేరుశెనగలు కొరొమాండల్ పప్పు – ఇండియా తూర్పుకోస్తా నరుకు టన్ను 1 కి నామమాత్రం | పా. 30-7-6 | పా. 30-7-6 |
| డిటో పశ్చిమకోస్తా నరుకు టన్ను 1 కి నామకం | పా. 30-7-6 | పా. 30-7-6 |

## న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, నవంబరు 29

న్యూయార్కు దూది: డిశెంబరు 21.75 / 21.75 జనవరి 21.73 / 21.73 మార్చి 21.78 / 21.79 మే 21.76 / 21.76 జూలై 21.58 / 21.58 అక్టోబరు 20.85 / 20 85 నవంబరు 20.75 / 20.80 జనవరి 20.70 / 20.70 మార్చి 20.65 / 20.70.

| | |
|---|---|
| మిడ్లింగ్ హోజరు | 22.16 |
| డిశెంబరు (గరిష్టధర) | 21.84 |
| (కనిష్టధర) | 21.73 |

## డిసెంబరు వాయిదా ధరలు

| | |
|---|---|
| నేటిప్రారంభం వెం | 21.83 |
| నిన్న .. | 21.76 |
| నేటి ముగింపు వెం | 21.78 |
| నిన్న .. | 21.92 |

జోస్యం అవసరం లేదు

రోజులలో ధరలు ఎక్కువగనో తక్కువగనో మీ కెవ్వరు జోస్యం చెప్పవలసిన అవసరం లేదు. 1944వ సంవత్సరపు ఆరువేల బ్లాకాన్ని బట్టి ధరలు తప్పక తగ్గేమార్గంలోనే ఉన్నవని అంచనా పుస్తకం కలిగియున్నది. ఎటుచూచినా వెలలు తగ్గుతూ ఉండడం కనబడుచున్నది. ధరల కంట్రోలు ఏర్పాటు వల్లన, అధిక లాభాలాశాపరులను పట్టుదలతో శిక్షలు విధించడంవల్లను, ధరలుతగ్గడం జరిగినది. వెలలు తగ్గుతున్నవి గదా అని ఇప్పుడే ఉన్న డబ్బంతా పెట్టి ఏమో కొనేసి నష్టపోకండి.

తయారుచేయబడే సామానులు, వస్తువులు, భూమి, ఇల్లు, నగలు-సొమ్ములు-కొనడంలో డబ్బుపెట్టుబడి పెట్టెయ్యడానికి ఇది సమయం కాదు. కొంతకాలానికి వీటివెలలు తగ్గిపోయితీరును. నేడు 100 రూపాయలు పెట్టికొన్నవస్తువు ఖరీదు సంవత్సరంలోపుగనే 70 రూపాయిలకో ఇంకాలక్కువకో దిగిపోవచ్చును.

ఈ రోజులలో డబ్బు దాచెయ్యడానికి సర్వోత్తమమైన పెట్టుబడి మార్గాలివి:— ఇన్సూరెన్సు (భీమా), సహకారసంఘాలు, సేవింగ్సుబ్యాంకు అకౌంటులు, పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకు, ప్రభుత్వబుణాలు, దేశీయసేవింగ్సు సర్టిఫికెట్లున్ను.

బట్టలు, లోలుసామానులు, ఆహారధాన్యాలు మొదలైనవాటి ధరలు తగ్గిపోతున్నవి. కంట్రోలు ఏర్పాట్లు ఎక్కువవుతున్నవి. కఠినంగా అమలు జరుపుతున్నారు. తప్పకుండా ధరలు ఇంకా తగ్గిపోయి తీరును.

వీలైనంత ఎక్కువగా కూడికపెయ్యండి. మిగిల్చినదంతా పెట్టుబడిపెట్టండి

దేశీయ యుద్ధరంగంవారు దేశీయులకు చేసే విజ్ఞప్తి

AAA 1115 TG



జగదీశ్ ఫిలిమ్సువారి

# తహసిల్దార్




నటించినది:
వై. వి. రావు
కమలాకొట్నీస్
నారాయణరావు
భానుమతి
బలిజేపల్లి.

డిశంబరు 14

ఆంధ్రాలో ముఖ్య కేంద్రములందు విడుదల

డైరెక్టర్:
వై. వి. రావు.

నరసూ పిక్చర్సు
సర్క్యూట్ రిలీజు.